జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ సోమవారం 13 ఏప్రిల్ 2026 సంపుటి : 01 సంచిక : 280 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# విస్తరిస్తున్న ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

**హైదరాబాద్/అమరావతి**

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ - మిగతా3లో



## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!




- రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు, ర్యాలీలకు ఏర్పాట్లు
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపిన పురందేశ్వరి

2లో

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు





## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

# రైజింగ్ అమరావతి



- భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయని రైతుల ఆశాభావం
- రాజధానిపై కూటమి ప్రభుత్వ చర్యలతో మంచి ఫలితాలు
- చాలా వేగంగా జరుగుతోన్న అమరావతి పనులు
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్ట
- అమరావతి బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారన్న రాజధాని రైతులు

**అమరావతి**

రాజధానికి రాజముద్రతో అమరావతిపై కమ్ముకున్న మబ్బులు తొలగిపోయాయి. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న 3 రాజధానుల వంటి నిర్ణయాలు ఎవరూ చేయకుండా అమరావతికి రాజ్యాంగబద్ధమైన రక్షణ లభించింది. ఫలితంగా రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆలోచిస్తున్న వారికి కూడా నమ్మకం కలిగింది. నిర్మాణ పనులు పట్టాలెక్కడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సానుకూల ధోరణి, చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి సానుకూల వాతావరణం ఏర్పడింది. ఈ పరిణామాలపై రాజధాని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగన్ కారణంగా దెబ్బతిన్న అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసం - మిగతా3లో



## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

- పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి
- రూ.25 కోట్లతో పనులు: మంత్రి ఆనం
- కోటిలింగాల మహాదేవునిసత్రంలో పుష్కర పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాలో రూ.23 కోట్లతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి



## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది



- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్



# దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవసరాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీయాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఌవీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

"దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఌవీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఌవీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బంగాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణిజ్యాన్ని, పర్యాటకాన్ని



భారీగా పెంపొందిస్తుంది. అయితే, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు ఌవీజ అడ్డుపడుతోంది. ఉత్తర బంగాల్ పట్ల చూపుతున్న వివక్షకు ఌవీజ ప్రభుత్వ బడ్జెట్ ఒక నిదర్శనం. ఈ క్రూరమైన ప్రభుత్వం మదర్సాల కోసం సుమారు రూ. 6,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కానీ ఉత్తర బంగాల్‌లోని ఇంత విశాలమైన ప్రాంతం అభివృద్ధికి మాత్రం తగినంత బడ్జెట్‌ను కేటాయించడం లేదు. ఌవీజ పగలు, రాత్రి తేడా లేకుండా తన సొంత ప్రత్యేక ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోవడంలోనే నిమగ్నమై ఉంది. ఉత్తర బంగాల్‌లోని అనేక జిల్లాల్లో భారీ వర్షాల బీభత్సంతో అంతటా అల్లకల్లోలం నెలకొంది. ఆ సమయంలో ఈ ఌవీజ ప్రభుత్వం కోల్‌కతాలో సంబరాలు చేసుకుంటోంది. ఌవీజ అనేది ఉత్తర బంగాల్ వ్యతిరేక పార్టీ."

15 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కేంద్ర పథకాల అమలును అడ్డుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీని ఫలితంగా 25 శాతంలోపు పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. ఌవీజ గిరిజన, మహిళా, యువజన వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఈ క్రమంలోనే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన మోదీ, బంగాల్ రెట్టింపు వేగంతో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. బంగాల్ ప్రజల్లో తాను గమనిస్తున్న ఉత్సాహాన్ని బట్టి చూస్తే రాబోయే ఎన్నికల్లో ఌవీజ ఓటమి ఖాయమని తనకు నమ్మకం కలిగిందన్నారు.

"బంగాల్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించాను. అక్కడ యువత, తల్లులు, సోదరీమణులు, వృద్ధులు, గ్రామస్థుల్లో నేను చూసిన ఉత్సాహం, శక్తి, ఆవేశం నిజంగా అద్భుతం. ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని, మైళ్లు తరబడి నడిచి అక్కడికి వచ్చారు. బంగాల్ ఇప్పుడు మార్పు కోసం దృఢంగా నిశ్చయించుకుంది. ఈసారి ఌవీజ అధికారం కోల్పోవడం ఖాయం. మే 4వ తేదీ తర్వాత, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అప్పుడు గత 15 ఏళ్లలో గడిపిన ప్రతి క్షణానికి మీరు లెక్క చెప్పాల్సి ఉంటుంది. ప్రతి పైసాకు మీరు జవాబుదారీగా ఉండాలి." అని ప్రధాని మోదీ అన్నారు. బంగాల్?లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికల జరగనున్నాయి. ఏప్రిల్ 23న మొదటి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. కాగా, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

దక్షిణ కశ్మీర్‌లోని పవిత్ర హిందూ క్షేత్రం అమర్‌నాథ్ యాత్ర 2026కు సంబంధించి తేదీలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ఏడాది యాత్ర జూలై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆయన శ్రీ అమర్‌నాథ్‌జీ శ్రైన్ బోర్డు (ఞ్ఘాదీ) చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

**ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా**

యాత్ర ప్రారంభానికి ముందు జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా జూన్ 29న తొలి పూజ (ప్రథమ పూజ) నిర్వహించనున్నారు. ఈ పూజతో యాత్రకు శుభారంభం అవుతుంది. ప్రతీ ఏడాది లాగే ఈసారి కూడా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. యాత్రలో పాల్గొనాలనుకునే భక్తుల కోసం ఏప్రిల్ 15 నుంచి ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

**ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 550కి పైగా బ్యాంక్ శాఖల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్నాయి. అదేవిధంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. యాత్రలో పాల్గొనే భక్తులకు వయోపరిమితులు కూడా విధించారు. 13 సంవత్సరాల లోపు పిల్లలు, 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు యాత్రలో పాల్గొనే అనుమతి లేదు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అమర్‌నాథ్ యాత్ర రెండు ప్రధాన మార్గాల ద్వారా కొనసాగుతుంది. అనంతనాగ్ జిల్లాలోని నున్వాన్--పహల్గాం మార్గం సంప్రదాయ మార్గంగా పరిగణించబడుతుంది. ఇది సుమారు 48 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది. మరోవైపు గందర్‌బల్ జిల్లాలోని బాల్టాల్ మార్గం సుమారు 14 కిలోమీటర్ల మాత్రమే ఉన్నప్పటికీ, ఇది కొంచెం కఠినమైన మార్గంగా భావిస్తారు.



భక్తులు తమ సామర్థ్యాన్ని బట్టి ఈ రెండు మార్గాల్లో ఏదైనా ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్య సదుపాయాలు, రవాణా, నివాస ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత కొన్నేళ్లుగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (దీ=ూ) ద్వారా పహల్గాం, బాల్టాల్ మార్గాలను మెరుగుపరిచారు. రహదారులను విస్తరించి, పక్కాగా నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారింది. ఈసారి యాత్రలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. శ్రీనగర్, జమ్మూ ప్రాంతాల్లో బాబా బర్ఫానిగా ప్రసిద్ధి చెందిన అమర్‌నాథ్ స్వామికి అంకితంగా లేజర్, సౌండ్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జమ్మూ-కాశ్మీర్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక భక్తుల భద్రత కోసం బీమా పరిమితిని కూడా పెంచారు. యాత్రికులు, సేవా సిబ్బంది, అధికారులు, పూజారులు, తాత్కాలిక కార్మికులకు ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఇది యాత్రలో పాల్గొనే వారందరికీ అదనపు భరోసా కల్పించనుంది.

ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు పాల్గొనే అమర్‌నాథ్ యాత్ర దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక యాత్రలలో ఒకటిగా గుర్తింపు పొందింది. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడం కోసం భక్తులు కష్టసాధ్యమైన ప్రయాణాన్ని చేపడతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన యాత్ర అనుభవాన్ని అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమయ్యే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని, ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు భక్తులకు సూచిస్తున్నారు.

# మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరుస్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. "ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు. ఆ లేఖకు తాజాగా ఖర్గే బదులిచ్చారు. "నారీ శక్తి వందన్ అధినియం పార్లమెంట్‌లో ఆమోదం పొంది 30 నెలలు గడిచింది. ఇప్పుడు మమ్మల్ని పరిగణలోకి తీసుకోకుండానే ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ఎటువంటి వివరాలను వెల్లడించకుండానే, మళ్లీ మా సహకారాన్ని కోరుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలకు



సంబంధించిన వివరాలు లేకుండా ఈ చరిత్రాత్మక చట్టంపై ఎటువంటి ప్రయోజనకరమైన చర్చ జరపడం అసాధ్యం. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపిందని మోదీ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇదంతా అబద్ధం. ఎందుకంటే బంగాల్ ఎన్నికలు 2026 ఏప్రిల్ 29న ముగుస్తాయి. అవి ముగిసిన తర్వాత ప్రతిపాదిత రాజ్యాంగ సవరణలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని కోరాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఏర్పాటు చేయడాన్ని మహిళలకు నిజమైన సాధికారత కల్పించడం కంటే రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం చట్టం అమలును తొందరపెడుతోందన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది"

**'అన్ని పార్టీలు, రాష్ట్రాలకు తమ గొంతుకను వినిపించే ఛాన్స్ ఇవ్వాలి'**

నోట్ల రద్దు, జీఎస్టీ, జనాభా లెక్కలు, ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు, పన్నులు వంటి ప్రజా ప్రాముఖ్యత గల విషయాలలో ప్రభుత్వ గత పనితీరు ఏమాత్రం నమ్మకాన్ని కలిగించడం లేదని ఖర్గే ఆరోపించారు. ప్రణాళికలో ఉన్న రాజ్యాంగ సవరణలు కేంద్రం, రాష్ట్రాలు రెండింటినీ ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంత చిన్న సవరణ అయినా సరే అన్ని పార్టీలు, రాష్ట్రాలు తమ వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సమావేశం దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అందరినీ కలుపుకొని ముందుకు సాగడానికి ఉద్దేశించినదని మోదీ లేఖలో పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. అయితే నారీ శక్తి వందన్ అధినియమ్- 2023 సవరణతో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించడానికి ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాను సూచిస్తున్నానని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం పేరుతో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం ఆరోపించింది. అంతేకాకుండా ఆ చట్టానికి అనుసంధానంగా ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని మండిపడింది. దీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని విమర్శించింది.

'విపక్షాల అభ్యర్థనను ఖర్గే లేఖలో పునరుద్ఘాటించారు'

మరోవైపు, ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్. తమిళనాడు, బంగాల్‌లలో ఎన్నికల ప్రచారం మధ్యలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాశారని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల అభ్యర్థనను ఖర్గే పునరుద్ఘాటించారని రమేశ్ తన పోస్ట్‌లో వెల్లడించారు.

## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు



అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ తీవ్రంగా మండిపడింది. చైనా చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. భారత భూభాగంలోని ప్రాంతాలకు కల్పిత పేర్లు పెట్టడం ద్వారా చైనా సృష్టిస్తున్న అబద్ధపు కథనాలు ఏమాత్రం చెల్లవని పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులోనూ భారత్‌లో భాగంగానే ఉంటుందని చెప్పారు. పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఈ చర్యలు అడ్డంకిగా మారుతున్నాయని జైస్వాల్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు భారత్-చైనా సంబంధాల్లో ప్రతికూలతను నింపుతాయని పేర్కొన్నారు. పరస్పర అవగాహనను పెంపొందించుకునే ప్రయత్నాలను దెబ్బతీసే పనులకు చైనా స్వస్తి పలకాలని రణధీర్ జైశ్వాల్ హితవు పలికారు. ఇదిలా ఉండగా, ఇండియా-చైనా సంబంధాలు 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటనల అనంతరం ఇరు దేశాలు సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు పక్షాలు అనేక చర్యలు చేపట్టాయి. అయితే ఈ తరహా పరిణామాలు మళ్లీ ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ తన హక్కు ఉందని చైనా వాదిస్తోంది. ఈ ప్రాంతాన్ని జాంగ్నాన్‌గా పిలుస్తోంది. కానీ భారత్ మాత్రం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరిస్తోంది.

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ సభ్యత్వాన్ని స్వీకరించి, శాసన మండలికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో బీజేపీ, జేడీయూ నాయకులు ఆయనతో క్రమం తప్పకుండా సమావేశమవుతూ, భవిష్యత్ వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఏర్పడిందని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా పేర్కొన్నారు. అయితే ఆ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను కలిసిన అనంతరం సంజయ్ ఝా విలేకరులతో మాట్లాడారు. "బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా, నీతీశ్ ముఖ్యమంత్రి త్వరలో పదవి నుంచి వైదొలుగుతారని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నా" అయితే, సంజయ్ ఝా వెంట ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, జేడీయూ సీనియర్ నేత, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చౌదరి విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సిఫార్సు మేరకు ఎన్?డీఏ శాసనసభ్యులు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని తెలిపారు. "కొత్త ప్రభుత్వం ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఈ విషయాల్లో వారికి ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. వారు తమ ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత, తదుపరి చర్యలు జరుగుతాయి. బిహార్‌లో మొదటి సారిగా బీజేపీ ముఖ్యమంత్రి పదవిని పొందేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ అభ్యర్థిని మాత్రం కేంద్ర నాయకత్వమే ఎంపిక చేస్తుంది. అనంతరం ఎన్‌డీఏ శాసనసభ పక్షం ఆ పేరును ఆమోదిస్తుంది" అని విజయ్ కుమార్ చౌధరీ పేర్కొన్నారు.

**బిహార్ తదుపరి సీఎం ఎవరు**

ఇదిలా ఉండగా, బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. చాలా కాలంగా సీఎం పదవిలో కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లడంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. దీంతో బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పదవి ఎవరు చేపడతారనే విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే, ఉప ముఖ్యమంత్రిగా నీతీశ్? కుమారుడు, నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఉప ముఖ్యమంత్రిగా నిశాంత్ కుమార్!**

ఇటీవల నీతీశ్? కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్?? కూడా జేడీయూ పార్టీలో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నానని పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని, దానిని తాను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్, నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇక తదుపరి బిహార్? ముఖ్యమంత్రి ఎవరనేది వేచి చూడాలి.

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలుచేసే సమయం వచ్చిందంటూ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ లేఖ రాశారు. 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం)తో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. విస్తృతమైన చర్చల తర్వాతే ఈ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ**

"2029 నుంచి మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తే భారత ప్రజాస్వామిక సంస్థలకు కొత్త బలం లభిస్తుంది. వాటిపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ప్రభుత్వాల పాలనలో ప్రజా భాగస్వామ్యం, ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది. దీనిపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ మొదలుకానుంది. ఇందులో అన్ని పార్టీల ఎంపీలు భాగం కావాలి. కలిసికట్టుగా ముందుకు సాగేందుకు, అందరినీ మనతో కలుపుకు పోయేందుకు పార్లమెంటులో ఏకం అవుదాం. ఈ స్ఫూర్తితోనే నేను మీకు ఈ లేఖను రాస్తున్నాను. ఇప్పటికే మనమంతా అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని చూస్తున్నాం. మహిళలు శ్రమ, నిబద్ధతలతో తమ సామర్థ్యాలను చాటుకుంటున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అనే అంశం చాలా దశాబ్దాల పాటు చర్చలకే పరిమితమైంది. కానీ మేం 2023లోనే దానిపై చట్టం చేశాం. ఆ చట్టం ఆమోదాన్ని పొందిన రోజు, భారత దేశ పార్లమెంటరీ ప్రస్థానంలో స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలిచిపోతుంది. యావత్ ప్రపంచం ఆ ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మా ప్రభుత్వమే ముందడుగు వేసింది. ఇప్పుడు త్వరితగతిన ఆ చట్టాన్ని అమల్లోకి తేవడంపై ఫోకస్ పెట్టాం. దీనితో ముడిపడిన రాజ్యాంగ వ్యవహారాలపై ఇప్పటికే నిపుణులు, రాజకీయ నేతలతో చర్చించాం. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలి. చారిత్రక మార్పుకు నాంది పలకాలి" అని లేఖలో

# రైజింగ్ అమరావతి

-మొదటిపేజీ తరువాయి

నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్నచర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటు ఉభయసభలు రెండింటిలోనూ ఆమోదం పొందడంతో పాటు గెజిట్ కూడా విడుదల అయ్యింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి అధికారం ఉన్నాయి. దీంతో దిల్లీ అమరావతి బిల్లుపై ఆశించిన స్థాయిలో మద్దతు కూడాలభిస్తోంది. ఇది పెట్టుబడిదారుల్లో భరోసా నింపింది. ఎటుచూసినా రాజధాని పనులు జరుగుతుండడం వల్ల అమరావతి ప్రాంతం జీవకళను సంతరించుకుంటోంది. 20 వేలకు పైగా కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.

**తుదిమెరుగు దిద్దుకుంటున్నా భవనాలు**

ఏడంతస్తుల సీఆర్డీఏ భవనాన్ని, దానిపక్కనే మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మించారు. సీఆర్డీఏ, ఏడీసీలతో పురపాలక శాఖ విభాగాలు అన్నీ అమరావతి నుంచే పని చేస్తుండటం గమనార్హం. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గెజిటెడ్ అధికారులు, సివిల్ సర్వెంట్లు, ఎన్జీవోలు, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం అపార్ట్?మెంట్ టవర్ల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నతాధికారుల బంగ్లాల నిర్మాణాలు పూర్తియ్యాయి. ప్రస్తుతం వీటికి తుదిమెరుగు దిద్దుకుంటున్నాయి. ప్రధాన రహదారులతో పాటు జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకున్నాయి.

**అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు**

ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్?ఓడీ కార్యాలయాల టవర్లను రెండు సంవత్సరాలలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అమరావతి క్యాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఈ భవనాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. వాటి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇప్పటికే గడువు కూడా నిర్దేశించారు. అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరన్న నమ్మకాన్ని బ్యాంక్?లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడిదారుల్లో కలిగించాయి. అమరావతిలో రూ.44,600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

2014 నుంచి 2019 మధ్య ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు భూములు తీసుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఒకేరోజు 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి



శంకుస్థాపన జరిగింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు ప్రభుత్వం మరో 100 ఎకరాలు చొప్పున కేటాయించింది. దీంతో విస్తరణ ప్రణాళికలు కూడా అమలు చేస్తున్నాయి. భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయనే భరోసా రైతుల్లో వ్యక్తమవుతోంది.

**మరిన్ని నిధులు సమకూర్చుకోవాలి**

రాజధానికి తీసుకునే రుణాలు ఎఫ్?ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చింది. ఇప్పటికే బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మొత్తంగా రూ.40,887 కోట్లు రుణం అందింది. హ్యా.హ్యా.ఖీ.జ. మరో రూ.1,500 కోట్లు, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నుంచి మరో రూ.14 వేల కోట్లు రుణానికి ప్రతిపాదనలు పంపించారు. రైతులకు స్థలాలు కేటాయించారు. మిగిలిన భూముల్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికే బాండ్లు వంటి మార్గాల్లో మరిన్ని నిధులు సమకూర్చుకోవాలని సీఆర్డీఏ తలపోస్తోంది.

రాజధాని మీదుగా విజయవాడ బైపాస్ రహదారి నిర్మించగా, అది అందుబాటులోకి కూడా వచ్చింది. అమరావతి ఓఆర్?ఆర్? ప్రాజెక్టును 189.4 కి.మీ. పొడవునా 6 లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.దీనికి డీపీఆర్? సిద్ధమవుతోంది. భూసేకరణ మొదలైంది. తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని అమరావతి మీదుగా నంబూరు వరకు 57 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇటీవలే అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఇలాంటివి మరికొన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్టను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించగలిగిందని రైతులు అంటున్నారు.

**సుర్బానా-జురాంగ్ సంస్థకు బాధ్యతలు**

బిట్స్ అమరావతి క్యాంపస్‌ని వెయ్యి కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్?ఎల్?ఆర్?ఐ, నేషనల్? లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రూ.600 కోట్లతో ఏపీ ఎన్ఆర్‌టీ భవనం నిర్మిస్తున్నారు. ఐటీ టవర్ల నిర్మాణానికి ఎల్? అండ్ టీ సంస్థకు 10 ఎకరాలు కూడా కేటాయించింది. పలు హోటళ్లు, ఆస్పత్రులు, స్కూళ్లకు ప్రభుత్వం స్థలాలిచ్చింది. త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రాజధాని 2వ దశలో భాగంగా ఇంటర్నేషనల్ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 2వ విడత భూ సమీకరణ కూడా మొదలైంది. 7 గ్రామాల్లోని రైతుల నుంచి 16,562 వేల ఎకరాలను సీఆర్డీఏ సమీకరిస్తోంది. మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది. అదే విధంగా వాటి బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా-జురాంగ్ సంస్థకు అప్పగించింది. అమరావతికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా పరిస్థితి ఉంది.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0

**విజయవాడ :** తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ుఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ుఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ుఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా



ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

**నెల్లూరు :** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది.

## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కోనసీమ జిల్లాలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకి కృష్ణ, గోదావరి పుష్కరాలు నిర్వహించడంలో విశేష అనుభవం ఉందని ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగానే పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజమహేంద్రవరంలో చెప్పారు.

కోటిలింగాల ఘాట్ పందిరి మహాదేవుని సత్రం వద్ద 9 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన ఆరు పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరుతో కలిసి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోదావరి జిల్లాలో 43 ఆలయాల్లో రూ. 51 కోట్ల 79 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి రామనారాయణ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి మహా పుష్కరాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 200 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి ఎమ్మెల్సీ సోమిరాజు సూచించారు. అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి, మందపల్లి శనేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రూ.16.20 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మించనున్న 54 గదులు, 4 డార్మెట్రీలతో శ్రీనివాసం నిర్మాణానికి, మందపల్లి మందేశ్వర శనీశ్వరస్వామివారి ఆలయం వద్ద రూ.3 కోట్లతో నిర్మించనున్న తైలాభిషేకం భవనం, రూ.1.20 కోట్లతో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి ఆనం మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం జిల్లాలో రూ.23 కోట్ల 79 లక్షలతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద 24 ఆలయాలకు రూ.25 కోట్లుతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధూప దీప నైవేద్యాలకు 202 ఆలయాలకు రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల 42 లక్షలు ప్రతి నెల విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కూటమి నేతలు పాల్గొన్నారు.

**10 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు**

మరోవైపు గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015స సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతారని తెలిపారు. దేశంలో సగభాగం మహిళలు ఉన్న ఇప్పటివరకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదయోగ్యం లభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున పురందేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళలు రాజకీయాల్లోకి మరింత చురుగ్గా రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేరళ ఎన్నికల్లో బీజేపీకి సీట్లు, ఓట్లు పెరగనున్నాయని పురందేశ్వరి తెలిపారు. కూటమి మహిళా నాయకులతో కలిపి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు.

దేశ చరిత్రలో మహిళా రిజర్వేషన్ బిల్లు- నారీశక్తి వందన్ అధినీయం ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇది మహిళా లోకానికి ప్రధాని మోదీ అందించిన గొప్ప వరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదా రాజు తదితరులు కొనియాడారు. సెప్టెంబర్ 2023లో కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, స్త్రీ శక్తికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ బిల్లును ప్రధాని పట్టుదలతో ఉభయ సభల్లో 99.9% మద్దతుతో ఆమోదింపజేశారని విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

**2029 నాటికి పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు**

సుమారు 750 మంది సభ్యులలో కేవలం ఇద్దరు మాత్రమే దీనిని వ్యతిరేకించడం ఈ బిల్లు పట్ల ఉన్న జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనమని పీవీఎన్ మాధవ్ అన్నారు. 1996, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చినా, చిత్తశుద్ధి లేకపోవడం కుట్రల వల్ల లోక్‌సభలో ఆమోదం పొందలేకపోయిందని విమర్శించారు. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతిలో భారీ బహిరంగ సభలు, మహిళా స్కూటీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు కోసం సిగ్నేచర్ వాల్స్, మిస్డ్ కాల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, మగవారు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు. ఈ బిల్లులోని క్లాజులకు సంబంధించి అవసరమైన సవరణలు చేసేందుకు ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగేపార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చర్యలు తీసుకుంటారన్నారు. బిల్లుతో మహిళల జీవితాల్లో వెలుగులు : ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా మహిళలు ఇప్పటికే ఆర్థికంగా ఎదిగారని, ఆవాస్ యోజన ద్వారా ఇళ్లపై యాజమాన్య హక్కులు కల్పించి మోదీ ప్రభుత్వం భద్రతనిచ్చిందని మాధవ్ తెలిపారు. 2047 నాటికి భారత్‌ను వికసిత భారత్?గా మార్చడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వలె ఈ బిల్లు కూడా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలను కేవలం పార్టీ పరంగానే కాకుండా, కూటమి పార్టీలైన తెలుగుదేశం వంటి మిత్రపక్షాలతో కలిసి పార్టీలకు అతీతంగా మహిళా సాధికారత కోసం ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

**కర్నూలు :** కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్‌లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి. కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలులో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది..

# సుందరాడ వాసికి 'డాక్టరేట్' గౌరవం

**నన్నయ్య వర్సిటీ నుంచి పట్టా అందుకున్న వెంకటరమణ**

**గ్రామంలో వెల్లివిరిసిన సంబరాలు.. ఉపాధ్యాయ లోకం హర్షం**



**మెలియాపుట్టి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** మెలియాపుట్టి మండల పరిధిలోని సుందరాడ కుగ్రామానికి చెందిన కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. గ్రామానికి చెందిన విద్యావేత్త, నిరంతర సాహిత్య అన్వేషి దకర వెంకటరమణ సునీల్ కుమార్ ప్రతిష్ఠాత్మకమైన పిహెచ్‌డి (డాక్టరేట్) పట్టాను అందుకున్నారు. ప్రస్తుతం ఆయన లావేరు మండలంలోని తామాడ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో తెలుగు ఉపాధ్యా యుడిగా సేవలందిస్తూ, విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు.

**సాహిత్య సమాలోచనపై పరిశోధన:**

తెలుగు భాషపై ఉన్న మక్కువతో ఆయన "సాహిత్యం – సమాలోచన" అనే అంశంపై లోతైన పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. సాహిత్యంలోని వివిధ పార్శ్వాలను, సామాజిక దృక్పథాన్ని విశ్లేషిస్తూ ఆయన రూపొందించిన ఈ గ్రంథానికి విద్యావేత్తల నుంచి ప్రశంసలు లభించాయి.

**ఘనంగా పట్టా ప్రదానం:**

రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారుల చేతుల మీదుగా ఆయన ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి, విద్యా రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**అభినందనల జల్లు:**

వెంకటరమణ సునీల్ కుమార్ డాక్టరేట్ సాధించడంతో సుందరాడ గ్రామస్తులు సంబరాల్లో మునిగిపోయారు. ఆయన విజయ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, కవులు మరియు కళాకారులు ఆయనను చరవాణి ద్వారా మరియు ప్రత్యక్షంగా కలిసి ఘనంగా అభినందించారు. తన ఎదుగుదలకు సహకరించిన తల్లిదండ్రులకు, గురువులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే ఎంజీఆర్





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :–**యం. నరేష్.పాతపట్నం నియోజక వర్గంలో "ప్రధానమంత్రి ఎస్సీ ఎస్టీ సూర్య ఘర్" పథకానికి శ్రీకారం – ఎమ్మెల్యే ఎంజీఆర్ నియోజకవర్గానికి 3500 ఉచిత సోలార్ టాప్‌లు మంజూరు.. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగించుకోవాలి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు విద్యుత్ ఆదా,పర్యావరణ పరిరక్షణకు సూర్య ఘర్ పథకం తోనే సాధ్యం. టెక్కలి డివిజన్ విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే గారు సమీక్ష సమావేశం. నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈరోజు టెక్కలి డివిజన్ ఈ.ఈ.ఈ ఈ.నరసింహా కుమార్,పాతపట్నం ఏడీఈ జి.ప్రసాద్ రావు మరియు విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉత్సవ్ కార్యక్రమం అమలు పై ఆరా తీశారు టెక్కలి డివిజన్ పరిధిలో మొత్తం 6600 ఉచిత సోలార్ టాప్‌లు మంజూరు కాగా, అందులో పాతపట్నం నియోజకవర్గానికి 3500 సోలార్ టాప్‌లు కేటాయించగా ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు అలాగే ఈ పథకం ద్వారా గృహాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ ఖర్చులను తగ్గించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని అన్నారు పథకాన్ని పాతపట్నం నియోజకవర్గ స్థాయిలో త్వరలోనే ప్రారంభిస్తామన్నారుఈ పథకం ద్వారా ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని,పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# భద్రాద్రిపై 'విలీన' గర్జన!

**"మా నేల తాకితే అగ్గి రగులుతుంది".. ఆదివాసి అఖిలపక్షం హెచ్చరిక**

**ఐదు పంచాయతీలే కాదు... భద్రాచలం మొత్తాన్ని ఏపీలో కలపాలి!**

**రియల్ ఎస్టేట్ స్వార్థం కోసమే విభజన చిచ్చు.. అఖిలపక్షం నిప్పులు**




**ఎటపాక, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** విలీన పంచాయతీల అంశం మరోసారి సరిహద్దుల్లో రాజకీయ సెగలు రేపుతోంది. "మా నేల – మా హక్కు" అంటూ ఆదివాసి అఖిలపక్షం గర్జించింది. పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట వేదికగా ఆదివారం జరిగిన ఈ 'మహా గర్జన' పేరుతో పాత్రికేయుల సమావేశంలో నాయకులు ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఐదు పంచాయతీల బదలాయింపు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూనే, సరికొత్త డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు.

**భద్రాచలమే ఏపీలో కలవాలి!**

కేవలం ఐదు పంచాయతీలు తెలంగాణలోకి వెళ్లడం కాదు.. భౌగోళికంగా, చారిత్రకంగా ఈ ప్రాంతంతో ముడిపడి ఉన్న భద్రాచలం పట్టణాన్నే ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. "భద్రాచలాన్ని ఏపీలో కలిపి, దానిని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తేనే ఈ ప్రాంతానికి శాశ్వత విముక్తి లభిస్తుంది" అని నాయకులు స్పష్టం చేశారు. ఐదు పంచాయతీలు తమ ప్రాణమని, వాటిని వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

**రియల్ ఎస్టేట్ 'దందా' కోసమే విభజన చిచ్చు?**

కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూముల రేట్లు పెంచుకోవడానికి, స్వార్థ ప్రయోజనాల కోసం విలీన అంశాన్ని కావాలని తెరపైకి తెస్తున్నారని నాయకులు మండిపడ్డారు. "వ్యాపారుల స్వార్థం కోసం పేద ఆదివాసీల బతుకులను బలిపెట్టవద్దు" అని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ మాఫియా పన్నాగాలకు బలైతే చరిత్ర క్షమించదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వెనక్కి వెళ్తే అభివృద్ధి పాతరవేసినట్టే :**

ఏపీలో కలిసిన తర్వాతే తమ గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ఇప్పుడు మళ్లీ వెనక్కి వెళ్లడమంటే తమ భవిష్యత్తును చీకట్లోకి నెట్టడమేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**ఢిల్లీ దాకా పోరాటం.. తగ్గేదే లే!**

తమ డిమాండ్ల సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాడుతామని, అవసరమైతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు పూసం రాఘవయ్య, బొజ్జయ్య పిలుపునిచ్చారు. చట్టసభలను ముట్టడించడానికైనా వెనకాడబోమని హెచ్చరించారు.

**ప్రజాజ్యోతి విశ్లేషణ:**

ప్రస్తుతం విలీన పంచాయతీల్లో నెలకొన్న ఉద్రిక్తత కేవలం సరిహద్దు వివాదం మాత్రమే కాదు, ఇది ఆ ప్రాంత ప్రజల ఆత్మగౌరవ పోరాటంగా మారుతోంది. అఖిలపక్షం గర్జనతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా భద్రాచలం పట్టణాన్ని ఏపీలో కలపాలన్న డిమాండ్ ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోంది. దీనిపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రం ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## సూర్య పీఠం ట్రస్టుకు భక్తుల విరాళాల వెల్లువ.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 12** సూర్య పీఠం ట్రస్టుకు 10,116/ విరాళమిచ్చిన శృంగవరపు రవిబాబు సత్యవేణి దంపతులు, గోకవరం వాస్తవ్యులు శృంగవరపు రవిబాబు సత్యవేణి దంపతులు10,116/ విరాళాన్ని సూర్య పీఠం ట్రస్టు సభ్యురాలు గంటా రఘుపతికి అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ సుప్రసిద్ధ ఆధ్యాత్మిక చైతన్య వేదిక, కాషాయ కాంతుల ప్రసరణ జ్వాలిక అయిన సూర్య పీఠం యొక్క నిర్విరామ కృషిని గుర్తించిన ప్రజలు సూర్య పీఠానికి యధాశక్తి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని అన్నారు. ట్రస్ట్ సభ్యులు దోసపాటి సుబ్బారావు ప్రోద్బలంతో ఈ విరాళం వచ్చిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి..




**కంబదూరు ఏప్రిల్12(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని నూతిమడుగు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పి సీ నాగరాజు, ఆహ్వానం మేరకు నూతిమడుగు గ్రామం లో ఆయన కుమార్తె భారతి–వీర ప్రతాప్, ల వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి,ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 15 తేదీ నుండి పుష్పగిరి బ్రహ్మోత్సవాలు,



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 12** కడపకు 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుష్పగిరి పుణ్యక్షేత్రంలో పెన్నా నది ఒడ్డున ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ వైద్యనాథేశ్వర స్వామి బ్రహ్మోత్సవా15 తేదీ నుండి ప్రారంభమవుతాయి. పుష్పగిరి (దక్షిణ కాశీ) క్షేత్రమునకు జిల్లా ఉండే కాకుండా ఇతర జిల్లా నుంచి కూడా భక్తులు హాజరై పుష్పగిరి బ్రహ్మోత్సవాల లో 21 తేదీన సోమవారం గరుడ సేవ (తదియ), 22 తేదీన హరిహరాల కళ్యాణం( చవితి) మంగళవారము, 23వ తేదీన బుధవారం రథోత్సవము( పంచమి) కార్యక్రమాలు ఉంటాయి, అదేవిధంగా భక్తులకు, యాదవ అన్నదాన సత్రం, ఆర్యవైశ్య సత్రంలో, రెడ్డి అన్నదాన ఇంకా అనేక మంది అన్న దానం కార్యక్రమం నిర్వహిస్తారు, పోలీస్ యంత్రాంగం ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేస్తుంది. పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో ఎద్దుల బండలాగు పోటీలు ఉంటాయి,

## నల్లబోతుల సత్యనారాయణ కూతురు వివాహానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :–** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం మరుట్ల మూడవ కాలనీ గ్రామానికి చెందిన నల్లబోతుల సత్యనారాయణ కూతురు వివాహం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సిపి వీరన్న, కూడేరు వైయస్ ఎంపీపీ దేవా,పోలిక సర్పంచ్ దేవేంద్ర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యా విడపనకల్ ఎంపీడీఓ,పోలికి పంచాయితీ సెకరేట్రీ గారు మాకు తాగు నీరు ఇవ్వండి



**ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :–**ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్ మండలం పోలికి గ్రామం లో ఏకుల ఇందిరమ్మా ఌ/ఓ ఏకుల నారాయణ అను కుటుంబం తాగునిటీ కోసం సొంతంఘా కుళాయి పైప్లైన్ వేసుకోగా ఒక నెల క్రితం తాగునిటీ పైప్ లైన్ ను తీసివేశారు కావున అనంతపురం జిల్లా కలెక్టర్ గారు మీరు అయినా స్పందించి మాకు తాగు నీరు ఇవ్వాలాని కోరుచున్నాం వెంటనే విడపనకల్ ఎంపీడీఓ పోలికి పంచాయతీ సెకరేట్రీ వెంటనే స్పందించి మాకు తాగు నీటి కుళాయి వేయించాలి అని తెలిపారు లేకపోతే మేము ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# జమ్మలమడుగులో అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘన ఏర్పాట్లు

**అంబేద్కర్ ఆశయ సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి:**

**దళిత నాయకుల పిలుపు**

**ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం**

**దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశం--జయంతి నిర్వహణపై నిర్ణయాలు**





**ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి (జమ్మలమడుగు టౌన్)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ నెల 14న అత్యంత ఘనంగా నిర్వహించాలని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పిచికే బాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన మహోన్నత సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.దళిత వర్గాలన్నీ ఐక్యంగా ఉండి, తమ హక్కుల సాధన కోసం అంబేద్కర్ చూపిన బాటలో పయనించాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను సమాజం లోకి తీసుకెళ్లడంలో యువత, వివిధ సంఘాల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తు చేశారు. ఏప్రిల్ 14న జరిగే వేడుకలకు మేధావులు, దళిత నాయకులు, మరియు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబు విజ్ఞప్తి చేశారు."అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన దేశ గర్వకారణం. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా మనమందరం ముందుకు సాగాలని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు దేవదానం, బిబ్రు సంతోష్, పొన్నతోట జయచంద్ర, చిన్నయ్య, అవిశ శ్రీనివాసులు, పట్నం ఆల్ఫ్రెడ్, మంత్రి శీను, నల్లప్ప, కుందవరం రాజారావు తదితరులు పాల్గొన్నారు

## యాగంటి క్షేత్రంలో రూ.5.8 కోట్లతో అభివృద్ధి పనులు

**భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి**



**బనగానపల్లె ఎప్రిల్ = 12 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని యాగంట్టిలో కూటమి ప్రభుత్వ హయాంలో ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పరంగా పరుగులు తీయనున్నట్లు ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన క్షేత్రంలో రూ.5.8 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి బీసీ జనార్ధనరెడ్డి భూమి పూజచేసి శ్రీకారం చుట్టారు.ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.3.30 కోట్లతో 16 రూములు,2 డార్మేటరీలు, 8 వాణిజ్య షాపులు, రూ.1.25 కోట్లతో అన్నదాన సత్రం,రూ. 29 లక్షల వ్యయంతో లడ్డుపోటు నిర్మాణం, రూ.24 లక్షలతో జర్మన్ షెడ్ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 12 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైసీపీ నాయకులు అబిమానులు పాల్గోన్నారు

## వేపాలమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమును పాల్గొన్న కంబాల



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్:: 12-** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం తోర్రేడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన వేపాలమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో

- విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు..
- తొలిత ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 'పిసా' కమిటీ గ్రీన్ సిగ్నల్

**గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం.. వెల్లువెత్తిన గ్రామస్తుల మద్దతు**



**ఎటపాక, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని కృష్ణవరం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి పిసా కమిటీ ఆధ్వర్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించాలని గ్రామ సభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఏప్రిల్ 10న స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ గ్రామ సభకు గ్రామస్తులు, పెద్దలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గ్రామం నడిబొడ్డున ఉన్న గుట్ట సరిహద్దును ఆనుకుని, ప్రధాన రహదారి పక్కన ఉన్న స్థలంలో అత్యంత వైభవంగా ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం ద్వారా గ్రామానికి శుభం జరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం అన్ని హంగులతో ఆలయాన్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సమావేశానికి పిసా కమిటీ ఉపాధ్యక్షులు చిచ్చడి మల్లికార్జున్ రావు అధ్యక్షత వహించారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన అనుమతులు, నిధుల సమీకరణ మరియు నిర్మాణ పనుల పర్యవేక్షణపై కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ చైర్మన్ కురసం కృష్ణ, కార్యదర్శి ఉయక రామారావు, గ్రామ పెద్దలు చిచ్చడి సూరిబాబు, రామారావు, సున్నం శ్రీను, ఎంపిటిసి కంటే రాజు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ప్రకటించారు. గ్రామ దేవత ఆలయ నిర్మాణ తీర్మానం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఎమ్మార్పీఎస్ కు సంబంధం లేదు అంటూ ఎం సి సుంకన్న ఖండన



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో** పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ లో గురువారం ఉదయం వైద్యం తీసుకుంటున్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగి టీచర్ కృష్ణారావు పై వైద్యుల ఎదుటే గొడవచేశాడు. అంటూ.టీచర్ తెలిపిన వివరాల మేరకు తూర్పుంటి మల్లికార్జున వ్యక్తి తాను నాకు ఫోన్ చేసి నా ప్రోగ్రాం ఉంది . , ఈరోజు ఉదయం పామిడి గవర్నమెంట్ హాస్పిటల్లో ఆరోగ్యం బాగాలేక చూపించుకోవడానికి వైద్యం కోసం డాక్టర్ దగ్గరికి వెళితే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ చె చికిత్స. చేస్తూ .ఉండగా ఈ విధంగా మాట్లాడుతూ డాక్టర్ మహేష్ దగ్గర గొడవ. నాకు ఆయనకు జరిగింది. అతనిపై నేను పోలీస్ స్టేషన్కు వెళ్లి .పోలీసులకు ఫిర్యాదు చేశాను. అని.జి కృష్ణారావు.తెలిపారు.కానీ ఈ గొడవకు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు కానీ కార్యకర్తలు గాని ఎలాంటి సంబంధం లేదని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి. ఏం సి సుంకన్న మాట్లాడుతూ ఆ గొడవలు కి ఎమ్మార్పీఎస్ కు సంబంధం లేదని తెలిపారు. నేతలు తెలిపారు.

# 15న మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో

**శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో యం యం కార్యక్రమం**

**ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, కళారత్న జీవీఎన్ రాజు, ప్రముఖ మెజీషియన్ సినీనటుడు అలి ముఖ్య అతిథులుగా రాక**



**బనగానపల్లె ఎప్రిల్ = 12 ప్రజాజ్యోతి ప్రతినిది** యం యం 2 ప్రోగ్రాం కరపత్రికలను ఆవిష్కరించిన బిసి రాజారెడ్డి ఈనెల 15వ తేదీన శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా 15వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ మేరకు మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో కు సంబంధించిన కరపత్రిక లను బిసి రాజారెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఈ యం యం 2 కార్యక్రమా నికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ , కళారత్న అవార్డు గ్రహీత జీవీఎన్ రాజు, ప్రముఖ మెజీషియన్ అలి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆహుతులను అలరిస్తారని పేర్కొన్నారు. జీవీఎన్ రాజు నాలుగు దశాబ్దాల నుండి దేశ విదేశాలలో 6 వేలకు పైగా ప్రదర్శనలు, మెజీషియన్ అలీ 35 సంవత్సరాల కాలంలో దేశ విదేశాలలో 8 వేల ప్రదర్శనలు ఇచ్చారన్నారు. ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ప్రజలందరూ కార్యక్రమానికి హాజరై మిమిక్రీ , మ్యాజిక్ షోను చూసి ఆనందించాలని కోరారు. కార్యక్రమంలో యనకండ్ల బిసి బాల తిమ్మారెడ్డి, బలరామయ్య, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, జ్యోతిష్యం వెంకటరాముడు, మక్బుల్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, టి ఎన్ ఆర్ గోపాల్ రెడ్డి బచ్చు భాస్కర్ పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆహ్వానం,



**కోవెలకుంట్ల, ఏప్రిల్, 12.ప్రజాజ్యోతి** బనగానపల్లి నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేడుకలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ,ఈ నెల 24 నుంచి వచ్చే నెల 7 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత వైభవంగా జరగనున్న పాండురంగ విఠలేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం - రథోత్సవం కార్యక్రమాలు,

## గుర్రాల అమల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం శ్రీ సాయి సంజీవిని మహిళా నడక యోగా ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షురాలు గుర్రాల అమల ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం అన్నంపల్లి గ్రామంలో జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవలు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా సాయి సంజీవిని మహిళా నడక యోగా ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షురాలు గుర్రాల అమల వైస్ ప్రెసిడెంట్ భవాని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం అమలాపురం సీతాపతి రావు పేట కు చెందిన ఎచ్ ఐ వి తో బాధపడుతున్న బొక్కా సీత కు మాకే భవాని సహాయార్థం సంవత్సరం పాటు నెల సరి వితరణ ఇవ్వాలి అని ఈ రోజు 4వ నెల బియ్యం కిరాణా కాయగూరలు గుడ్లు గుర్రాల అమల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఇలా ప్రతి నెల సహాయం చేస్తున్నందుకు 103 డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మరియు డిప్యూటీ గవర్నర్ జల్లి సుజాత భవాని మంచి మనస్సు నీ అభినందించారు

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,



**బనగానపల్లె, ఏప్రిల్, 12,ప్రజాజ్యోతి ప్రతినిది** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేటి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# ఎండల తీవ్రత నుండి రక్షణ ఎలా ఆల్బమ్ ల ఆవిష్కరణ



పాలకొల్లు: ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం ఏప్రియల్ 12.పోడూరు మండలం ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ వేసవి జాగ్రత్తల పై రూపొందించిన నాలుగు ఆల్బమ్ లను ఆదివారం పాలకొల్లులో లయన్స్ క్లబ్ నిర్వహించిన 20వ జిల్లా కన్వెన్షన్ వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా మిడ్ డే మీల్ అండ్ శానిటేషన్ కో ఆర్డినేటర్, లయన్ కుక్కల కృష్ణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఈ ఆల్బమ్ లు వేసవి ఎండల తీవ్రత నుండి పెద్దలు, పిల్లలు ఎలా రక్షణపొందాలి, వేసవిలో ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి వంటి అంశాలను ఉపాధ్యాయులు కొల్లాబత్తుల ఈ ఆల్బమ్స్ లో వివరించారన్నారు. వేసవి సెలవులలో పిల్లలు ప్రమాదాలకు గురికాకుండా శ్రేయస్కర రీతిలో ఆడుకోదగిన ఆటలును,తెలిపే ఆల్బమ్ లను రూపొందించారన్నారు. సూర్యకుమార్ నిబద్ధత కలిగి, విద్యార్థులతో మమేకమై అనేక వినూత్న పద్దతులతో భోధన చేస్తూ గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారన్నారు , ఉపాధ్యాయ విధులతో పాటు సూర్య కుమార్ రచయితగా, కవిగా, సామాజిక వేత్తగా, చేస్తున్న కృషిని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం లయన్స్ క్లబ్ సభ్యులు డి.పుల్లారావు,వి. భుజంగరావు, సి.హెచ్. వెంకటేశ్వర రావు,యం.వి.సుబ్బా రావు, ఏ.శివశంకర్, పి.శ్రీనివాస్ బాబి తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి పిలుపునిచ్చారు. పట్టణంలోని. నందు ఆదివారం 12/04/2026 తేదీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి సంస్థ వారు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ మాట్లాడుతూ కళ్ళు పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచనలు ఇచ్చారు. కంటి వ్యాధి రకాలు,ముందు జాగ్రత్త చర్యలు,నివారణ చర్యలను తెలియజేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ కంటిచూపు బాగుండడం ద్వారానే ఎవరికి వారు తమ పనులు సులువుగా చేసుకోగలరని కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు. సృష్టిలో అనేక అద్భుతాలు ఉన్నాయి వాటన్నిటిని చూసి తరించడంలో కళ్ళు ముఖ్య పాత్ర పోషిస్తాయి అన్నారు. డాక్టర్ కంటిచూపు మందగించిన 240మందిని పరీక్షించి 104. మందిని ఆపరేషన్ కు రేపర్ చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు 100 మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షడుఖ. జిల్లా చైర్పర్సన్ డాక్టర్ పిసే జయరాం రావు, ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, ఉప కార్యదర్శి ముండే షేక్షావలి, కోశాధికారి డి షేక్షావలి, క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్రా నరేష్ కుమార్, కబ్ నిర్వాహకుడు =వీూ డాక్టర్ గశీగ శేకర్ ఎం నాగరాజు , అంజి నాయక్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు ఆర్గనైజర్ రాకేష్, బెంగళూరు కంటి ఆసుపత్రి సిబ్బంది. హాస్పిటల్ సిబ్బంది మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరతకు నిలువుటద్దం.. ప్రజా యోధుడు కుంజా బొజ్జి!

**ఘనంగా 5వ వర్ధంతి.. ఎర్రజెండా నీడలో సాగిన స్మరణ సభ**



**కూనవరం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** రాజకీయాల్లో విలువలకు, నిరాడంబరతకు మారుపేరుగా నిలిచిన అరుదైన నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి అని, ఆయన ఆశయ సాధనే గిరిజన గడ్డకు అసలైన నివాళి అని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కూనవరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన 5వ వర్ధంతిని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

**మట్టిలో మాణిక్యం.. గిరిజన ఆశాజ్యోతి**

సంస్మరణ సభలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ కుంజా బొజ్జిని "మట్టిలో మాణిక్యం"గా అభివర్ణించారు. అటవీ ప్రాంతంలో పుట్టి, సాయుధ పోరాట స్ఫూర్తితో అణగారిన వర్గాల కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ధన్యజీవి అని కొనియాడారు. "ఎమ్మెల్యేగా ఉన్నా, సామాన్యుడిగా ఉన్నా ఆయన జీవనశైలి ఒక్కటే. అధికారం ఉన్నప్పుడు విర్రవీగలేదు, లేనప్పుడు వెనకడుగు వేయలేదు. ఎర్రజెండాను ఊపిరిగా మలచుకున్న వీరుడు బొజ్జి" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

**మూడు సార్లు ఎమ్మెల్యేగా.. ప్రజల మనిషిగా**

భద్రాచలం నియోజకవర్గం నుంచి 1985, 1989, 1994లో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఎప్పుడూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవారని నాయకులు గుర్తు చేశారు.

**పోరాటాల పునాది -- అభివృద్ధి ప్రదాత**

సాయుధ తెలంగాణ పోరాట కాలం నుంచే ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర, మారుమూల గిరిజన గ్రామాలకు విద్య, వైద్యం, రోడ్లు, సాగునీరు అందించడంలో విశేష కృషి దాడులు, బెదిరింపులు ఎదురైనా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వీడకుండా 95 ఏళ్ల వయసు వరకు ప్రజాసేవ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. "పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు గెలుస్తారు" అన్న ఆయన మాటలు నేటికీ కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గిరిజన, రైతు, కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, తాళ్లూరి శ్రీను, మేడమ్ బాబురావు, టి నాగరాజు, నోముల సత్యనారాయణ, జీ షణ్ముకరావు, తొండ లక్ష్మణ్, యు. కన్నయ్య తదితర పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల పోరాట యోధుడు కుంజా బుజ్జి

**ఎటపాకలో ఘనంగా 5వ వర్ధంతి సభ**

**నివాళులర్పించిన సీపీఎం శ్రేణులు**

**ఆయన ఆశయ సాధనే మన లక్ష్యం**

**: సీపీఎం జిల్లా నేత ఐ.వి.**



**ఎటపాక, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంత గిరిజన ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన ఆదర్శ నేత, మాజీ ఎమ్మెల్యే, అమరజీవి కామ్రేడ్ కుంజా బుజ్జి 5వ వర్ధంతి సభ ఆదివారం ఎటపాక మండలంలోని రాంగోపాల్పురంలో ఘనంగా జరిగింది. సీపీఎం ఎటపాక మండల కార్యదర్శి కాకా అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు.కార్యక్రమంలో భాగంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. కుంజా బుజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఒక కార్యకర్తను నిస్వార్థం, నిజాయితీ, క్రమశిక్షణ గల నాయకుడిగా తీర్చిదిద్దుతుందని, దానికి కుంజా బుజ్జి ఒక నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, నిర్బంధాలు వచ్చినా ప్రజా సేవలో ఆయన వెనకడుగు వేయలేదని గుర్తు చేశారు. బుజ్జి చూపిన పోరాట పంథా నేటి తరం యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న ఇతర వక్తలు మాట్లాడుతూ.. ప్రజల కోసం త్యాగం చేసిన నాయకుల స్ఫూర్తి సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. కుంజా బుజ్జి ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులుసు బాలకృష్ణ, బుద్దుల భద్రయ్య, ఐ. పద్మ, పూనెం వెంకటరావు, నక్కా సూరిబాబు, నక్క శంకర్ తదితరులు పాల్గొని తమ ప్రసంగాల ద్వారా అమరజీవి సేవలను స్మరించుకున్నారు.

## మండపం గ్రామంలో మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ విప్రసాద్** నక్క వారి ఒణీ ఫంక్షన్ వేదికలో పాల్గొన్న మురళిరాజు శంఖవరం మండలం మండపం గ్రామంలో నక్క రాజుబాబు కుమార్తె లిసత్య ఒణీ ఫంక్షన్ లో వేదికలో పాల్గొని చిన్నారిలు సత్య ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో మండపం గ్రామ సర్పంచ్ కొన్నిశెట్టి మాణిక్యం ,వైస్ సర్పంచ్ నక్క మాణిక్యాలు,నక్క బాబ్జి, సప్ప అర్జునుడు ,నక్క సత్తిబాబు గదుల రాజబాబు ,గదుల లవకుశలు కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు గోనగల అజయ్ ,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విడపనకల్లప్ప గుడికట్ల ఉత్సవశీ లో పాల్గొన్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వైసీపీ, కురుబ సంగం నాయకులు



**ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**విడపనకల్ లో కురుబల ఆరాధ్యదైవం విడపనకల్లప్ప గుడికట్ల ఉత్సవం జరిగింది. నిష్టతో జరిపిన ఉత్సవం సందర్భంగా వైసీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి గారు మరియు పార్టీ జిల్లా కార్యదర్శి. భరత్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న. జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు యోగేంద్రారెడ్డి, కురబల నాయకులు, గడేహోతుర్ పరమేశ్,హరీష్, చిన్నహోతుర్ సురేష్, విడపనకల్ గిరి,చాబాల గోవర్ధన్,హవళిగి బండయ్య, శివ,రాజశేఖర్,శివలింగ, లింగారెడ్డి, గోటుకూరు మల్లి, అరవకూరు దేవా,వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శం బ్రహ్మనంద చారి



**బనగానపల్లె ఎప్రిల్ = 12 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయం నందు శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జే ఎస్ ఎస్ బ్రహ్మనందచారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కాలజ్ఞాన విశిష్టత బ్రహ్మంగారి సేవకుడు టీవీ కొండలరావుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా బ్రహ్మంగారి చిత్రపటానికి పూజలు నిర్వహించిన బ్రహ్మనంద చారి అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచాన్ని ఆదర్శం అని బ్రహ్మంగారి దేవాలయాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బ్రహ్మంగారి విశిష్టతను వివరించారు అనంతరం బ్రహ్మంగారి సేవకుడు టీవీ కొండరావు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బాల హనుమంతు కేఈ వెంకటసుబ్బయ్య గౌడు అంజి కరెంట్ రాజు సుధాకర్ గౌడ్ బ్రహ్మంగారి భక్త బృందం పాల్గొన్నారు అనంతరం బాల సరస్వతి భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమం నిర్వహించారు

## పేద ప్రజల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరులో శరవేగంగా అన్నా క్యాంటీన్ పనులు...!**

**అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన వైకుంఠం జ్యోతి**



**ఆలూరు/హోళగుంద, ఏప్రిల్ 12,ప్రజా జ్యోతి న్యూస్ -** పేద ప్రజల ఆకలి తీర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులు ఆలూరు పట్టణంలో శరవేగంగా సాగుతున్నాయి. ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి నిర్మాణంలో ఉన్న భవనాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ నాణ్యతను, వంట గది మరియు భోజనశాల సౌకర్యాలను ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి స్వయంగా తనిఖీ చేశారు. సంబంధిత అధికారులతో వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పనుల్లో ఎక్కడా జాప్యం జరగకూడదని నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అతి తక్కువ ధరకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించే ఈ క్యాంటీన్, పట్టణంలోని నిరుపేదలకు, కూలీలకు ఎంతో ఊరటనిస్తుందని వైకుంఠం జ్యోతి ఆశాభావం వ్యక్తం చేశారు."పేదవాడి కడుపు నింపే ఒక పవిత్ర యజ్ఞమే అన్నా క్యాంటీన్ అని, అభివృద్ధి మరియు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు.

# సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**నంద్యాల ఏప్రిల్ = 12 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలలో ఏప్రిల్ 17 18 19 తేదీలలో నంద్యాల పట్టణంలో జరుగు సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పిలుపునిచ్చారు ఈరోజు సిఐటియు నంద్యాల జిల్లా కమిటీ సమావేశం నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా నాయకులు టి రమేష్ కుమార్ అలాగే సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని కార్మిక హక్కులు సంక్షేమంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ పరిశ్రమల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తుందని సంస్కరణల పేరిట పడుతున్న బారాలపైన ప్రజానీకాన్ని కార్మికులను చైతన్యవంతం చేస్తూ స్కీవర్కల్లు ఇతర అసంఘటిత కార్మికుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఆందోళనకు అండగా నిలుస్తుంది అని ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భాల్లో అనేక సేవా కార్యక్రమాలు తోడ్పడు అందిస్తూ ఈనెల 17 18 19వ తేదీలలో నంద్యాలలో సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలో జయప్రదం కోసం సిఐటియు కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన కక్ష సాధింపులో భాగంగా అనేక త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కూల్ గా మార్చి యాజమాన్యానికి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందని అలాగే మన రాష్ట్రం సంబంధించి లాభాల్లో నడుస్తున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ చేస్తుందని అలాగే రాష్ట్రం విడగొట్టే ముందు మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని అలాగే రోజుకు 8 గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలు 12 గంటల పని విధానాన్ని పెంచిందని మహిళలతో రాత్రిపూట కూడా పనిచే యించుకునే దుర్మార్గమైన చట్టాలకు అనుమతిస్తూ కార్మికులను మరింత దోపిడీ చేయడానికి అవకాశం కల్పిస్తుందని వీటికి వ్యతిరేకంగా సిఐటియుగా రాజీలేని పోరాటాలు చేస్తూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిఐటియుకు ఉందని సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా మన జిల్లాలో రాష్ట్ర 17వ మహాసభలు నంద్యాల పట్టణంలో జరుగుతాయని ఈ మహాసభల కు 29 జిల్లాల నుండి ప్రతినిధులు వెయ్యి మంది కార్మిక ఉద్యోగ ప్రతినిధులు పరిశీలకులతో పాటు ప్రజా సంఘాల నుండి సాహార్దిక ప్రతినిధులు హాజరవుతారని 17వ తేదీ ఉద్యోగుల్లో కార్మికులతో భారీ ప్రదర్శన భారీ బహిరంగ సభ జరుగుతుందని అలాగే నంద్యాల టౌన్ మున్సిపల్ హాల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాలకు సినీ ప్రముఖులు సుద్దాల అశోక్ తేజ, గోరేటి వెంకన్న, ప్రముఖ జానపద గాయకులు వంగపండు దుశాంత్, మాదాల రవి తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాకారులు కళారూపాలు ప్రదర్శిస్తారని ఈ కార్యక్రమాలు అంతా జయప్రదం కోసం సిఐటియు నాయకత్వం అంత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ జిల్లా కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, కే ఎం డి గౌస్, జిల్లా కార్యదర్శులు వి బాల వెంకట్, డి లక్ష్మణ్ వెంకట్ లింగం, నాయక్ సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్య, గోపాలకృష్ణ, రాజు, రామాంజనేయు లు, నాగేశ్వరరావు తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొన్నారు

# డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





**హొళగుంద, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి న్యూస్ -** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హొళగుంద మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మరియు వివిధ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మండల వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలల నుండి సుమారు 94 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. "అంబేద్కర్ ఆశయాలు - సామాజిక మార్పు" అనే అంశంపై విద్యార్థులు తమ కలాలకు పనిచెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలు, ఆయన ప్రతిపాదించిన సూత్రాల పట్ల తమకున్న అవగాహనను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందుతుందని, అంబేద్కరుడి ఆశయాలను యువతరం అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా ఎంతో క్రమశిక్షణతో, ఆసక్తిగా ఈ పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, పర్యవేక్షించిన ఉపాధ్యాయులకు మరియు తమ పిల్లలను ప్రోత్సహించి పోటీలకు పంపిన తల్లిదండ్రులకు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మరియు వివిధ దళిత సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కుండలేశ్వర స్వామి దేవస్థానం లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం లోని ప్రసిద్ధ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి సంబంధించి రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా అన్నదాన సత్రం, భక్తుల కోసం వసతి గదులు, ఆధునిక టాయిలెట్లు తదితర సౌకర్యాలు నిర్మించబడనున్నాయి. ఈ నిధులు గోదావరి పుష్కరాల నిధుల ద్వారా మంజూరు చేయబడినవి. ఈ కార్యక్రమానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మరియు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక వాతావరణం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అలాగే, ముమ్మిడివరం నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు దేవాదాయ శాఖ మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం, వసతి ఏర్పాట్లు కలగనున్నాయని, ప్రాంతీయంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## బ్రాహ్మణ ఆరామ క్షేత్రం ప్రారంభం సంప్రదాయం, సేవకు కొత్త కేంద్రం



**బాపట్ల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల టౌన్ సూర్యలంక రోడ్‌లో బాపట్ల శ్రీ భావపూరి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ ఆరామ క్షేత్రం ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి దంపతులు శుభారంభం చేశారు. ఈ ఆరామ క్షేత్రానికి కొండూరి సీతారామాంజనేయ శర్మ, సోమ సుందరీ దేవీ పేరు పెట్టడం విశేషం. వేద సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షిస్తూ బ్రాహ్మణ సమాజానికి సేవలందించే ఉద్దేశంతో ఈ క్షేత్రాన్ని నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోన రఘుపతి మాట్లాడుతూ, సమాజంలో సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాలు కూడా సమానంగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. బ్రాహ్మణ ఆరామ క్షేత్రం ద్వారా వేదపారాయణం, విద్యార్థులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించవచ్చని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజ ఐక్యతకు దోహదపడతాయని, భవిష్యత్తులో ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెందేందుకు తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు.

## కర్మలవారిపల్లి క్రాస్ రోడ్డులో వాహనాల తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు



**ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం పరిధిలోని కర్మలవారిపల్లి క్రాస్ రోడ్డులో డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి వివరాల ప్రకారం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ జరిమానాలు విధించినట్లు తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించ డం, వాహన పత్రాలు లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కర్మలవారి పల్లె గ్రామంలో పోలీసుల ఫుట్ పట్రోలింగ్

దేవర పండుగ ఏర్పాట్లపై చర్చలు





**ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని కర్మలవారి పల్లె గ్రామంలో పోలీసులు ఫుట్ పట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా రాబోయే దేవర పండుగను దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లపై గ్రామస్థులతో చర్చించారు. పండుగ సమయంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, విగ్రహ ప్రతిష్టాపన స్థలం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. ఈ విషయాలను మైలవరం పోలీస్ స్టేషన్ ఎస్సై డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. పండుగను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరా నగర్ లో అవగాహన కార్యక్రమం లో సి కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ కడప జిల్లా** షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు చింత కొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా నగర్ లో గంజాయి, మట్కా బెట్టింగ్ మరియు జూదం వంటి సామాజిక చెడులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఈ అక్రమ కార్యకలాపాల వల్ల కలిగే అనర్థాల గురించి చింతకొమ్మ దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, సిబ్బంది వివరంగా తెలియజేశారు. గంజాయి వినియోగం, మట్కా బెట్టింగ్ మరియు జూదం వంటి అలవాట్లు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా మరియు సమాజానికి తీవ్ర హానికరమని తెలియజేస్తూ యువత ఈ దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఈ విధమైన అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకూడదని కఠినంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సహకరించి, భవిష్యత్తులో ఇటువంటి సామాజిక చెడులను నివారించడానికి కలిసి పనిచేస్తామని చింతకొమ్మ దిన్నె సి.ఐ బాల మద్దిలేటి కి హామీ ఇచ్చారు. దజిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## రోడ్డు పక్కన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించటం నేరం

డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు



**చింతూరు సిఐ గోపాలకృష్ణ చింతూరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** రోడ్లపక్క, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని చింతూరు సిఐ గోపాల కృష్ణ పేర్కొన్నారు. పోలీసువున్న తాధి కారులైన జిల్లా ఎస్పీ అమి త్ బర్దర్, ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆదివారం సాయంత్రం చిం తూరు పరిసర ప్రాంతాల్లో డ్రో న్ కెమెరా ద్వారా రోడ్డు పక్కన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసు లు పెడతామని సిఐ తెలిపారు. కోడి పందాలు, పేకాట, క్రికెట్ బెట్టింగులపై డ్రోన్ కెమెరాలతో నిఘా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధికై పరితపించిన నాయకుడు దివంగత నేత వరుపుల రాజాని వరించిన అవార్డు

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** హైదరాబాద్ బంజారా హిల్స్ హోటల్ కత్రియాలో శనివారం జరిగిన ఏ ఎన్ ఎన్ 2026 అవార్డు రాజా కుటుంబ సభ్యులు అవార్డు అందుకున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు జి కిషన్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందుకున్నారు. రాజా బ్రతికున్న కాలంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించి, విద్య వైద్య పరంగా ఆయన చేసిన సేవలను గుర్తించిన ఏఎన్ఎన్ మహా పత్రిక ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును బహూకరిశీచింది. అవార్డు అందుకున్న వారు సోదరి కొమ్ములు క్రాంతి. మేనకోడళ్ళు. కొమ్ముల రమ్య. కొమ్ముల శ్రావణి. నిత్యం వెన్నంటే ఉంటున్న. అంబటి రాంబాబు. అమర్నాథ్ రెడ్డి. గరికపాటి సురేంద్ర కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గంలో ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆగని గుండె చప్పుడు దివంగత నేత వరుపుల రాజా అభిమానులందరూ రాజన్న అని పిలుచుకుంటారు. ప్రజలందరూ రాజాని అంతగా అభిమానించడానికి కారణము లేకపోలేదు. స్వార్ధంతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు కాదు వరుపుల రాజా ఆస్తులకే ప్రాధాన్యత ఇచ్చిన మానవుడు కాదు అంతకుమించిన బలమైన నమ్మకంతో బడుగు బలహీనత వర్గాల గుండె చప్పుడు అయిన మహనీయుడు వరుపుల జోగిరాజు అలియాస్ రాజా. నియోజకవర్గంలో వందమంది నిపుణులైన వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి పదివేల మందికి వైద్య సహాయము అందించాడంటే మామూలు విషయం కాదు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి నోట్స్ లు, పెన్నలు ప్రతి సంవత్సరం ఆయనే అందించేవారు. ప్రతినిత్యం విద్యా వైద్య పరంగా పేదలకు సహాయం అందిస్తూ సంతృప్తి పొందేవారాయన. ఎంతోమంది పేదల గుండెకు వైద్య చికిత్సలు చేయించిన ఆయన, అలసిపోయిన తన గుండెను పదిలంగా చూసుకోవడం మరచిపోయారు. ప్రతి నిత్యము పేదల అభ్యున్నతికై తపించే రాజన్న చిన్న వయసులోనే గుండెపోటుకు గురై తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఆయన సేవలను గుర్తించిన ఏ ఎన్ ఎన్ మహా పత్రిక 2026



అవార్డును సగౌరవంగా ప్రకటిస్తున్నాము. ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదశంకర్ల పూడి గ్రామంలో వరుపుల జోగిరాజు అలియాస్ రాజా 14-08-1975 వ సంవత్సరములో జన్మించారు. రాజా తండ్రిగారైన తమ్మా రావు గారు ఆ గ్రామంలో భూస్వామి. రాజా గారి తాతగారైన వరుపుల జోగిరాజు ప్రత్తిపాడు నియోజకవర్గము నుండి శాసన సభ్యునిగా పని చేశారు. రాజకీయ నేపథ్యము ఉన్న కుటుంబంలో జన్మించిన రాజా గారు 2003లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2005లో ఎంపీటీసీగా గెలిచి ప్రత్తిపాడు ఎంపీపీగా ఎన్నికయ్యారు. 2012లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా ఆప్కాబ్ వైస్ చైర్మన్ గా పని చేశారు. చిన్నతనము నుండే రాజకీయాలపై అవగాహన పెంచుకున్న రాజా సామాజిక కార్యక్రమాలపై, ఆసక్తి కలిగి ఉండేవారు. తన తండ్రి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ స్థాపించి, నియోజకవర్గంలోని పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థికంగా సహాయం చేస్తూ ఎన్నో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసేవారు. విద్యా వైద్యపరంగా ఎంతోమందికి సహాయం అందించేవారు. ఎన్నో జాబ్ మేళా నిర్వహించి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించారు. ఆయన బ్రతికున్న కాలంలో ప్రతి విద్యా సంవత్సరము నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను నోట్స్ లు పెన్నలు అన్ని ఆయనే సమకూర్చేవారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రతీపాడు శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు.తన




సొంత డబ్బులతో ఎంతోమంది పేదలకు గుండె శస్త్ర చికిత్సలు చేయించిన వరుపుల రాజా చిన్న వయసులోనే 45 ఏళ్లకే 04-03-2023 సంవత్సరములో గుండెపోటుతో ఈ లోకం విడిచి వెళ్లిపోయారు. రాజా సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాజా భార్య అయిన వరుపుల సత్య ప్రభ కు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్తిపాడు అసెంబ్లీ టికెట్ కేటాయించారు. అత్యధిక మెజార్టీతో గెలు పొందిన సత్య ప్రభ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెడుతూనే, మరోవైపు తన భర్త రాజా యొక్క ఆశయాలను కొనసాగిస్తూ మంచి ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు.తన భర్త లేని లోటు తీర్చాలని లోలోపల తపన పడుతూ ఉండేవారు సత్యప్రభ రాజా 2024. అసెంబ్లీ ఎలక్షన్లో కార్యకర్తల కోసం రాజా సతీమణి వరుపుల సత్య ప్రభ రాజా ను ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి నాయకురాలుగా నిలబెట్ట రాజాపై ఉన్న అభిమానంతో సత్య ప్రభను ఎంతో ఘన మెజార్టీతో గెలిపించి కుని నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీకి సత్య ప్రభన...

## విద్యార్థినిలకు మలబార్ ప్రోత్సాహం అందించడం అభినందనీయం మంత్రి దుర్గేష్

**మెరిట్ విద్యార్థినిలకు స్కాలర్షిప్ లు అందజేత**




**రాజమహేంద్రవరం/తాళ్లపూడి, ఏప్రియల్ 12, ప్రజాజ్యోతి న్యూస్** ప్రపంచ ప్రఖ్యాతా మలబార్ గోల్డ్ డైమండ్స్ సంస్థ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ లో భాగంగా సామాజిక సేవకు కేటాయించడం ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అభినందనీయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం లోని త్యాగరాజు నారాయణదాసు సేవా సమితి ప్రాంగణంలో మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోరాజమహేంద్రవరం షోరూం పరిధిలోని ప్రభుత్వ కళాశాలకు చెందిన 286 మంది మెరిట్ విద్యార్థినులకు 22.56 లక్షల ఆర్థిక సహాయాన్ని సహాయాన్ని మంత్రి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు మలబార్ చేసే ప్రోత్సాహం చాలా గొప్పదని కొనియాడారు. షోరూం మేనేజర్ వెంకటలక్ష్మి పతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2800 మంది విద్యార్థులకు 2.52 కోట్ల రూపాయల సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం డైరెక్టర్ ఇషా మహమ్మద్ అలీ, పలువురు ప్రముఖులు, మార్కెటింగ్ మేనేజర్ ఎర్రంశెట్టి అయ్యప్ప, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు ఉన్నమట్ల నరసన్న, పిల్లి విగ్నేష్ మరియు షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నవగ్రహాల విగ్రహ పునః ప్రతిష్ట పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో గుడిపాడు గ్రామంలోని శివాల యంలో వినాయకుడు,వీరభద్ర స్వామి ,నవగ్రహాల విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చింతూరు సిఐ గోపాలకృష్ణ చింతూరు ఏప్రిల్ 12.ప్రజాజ్యోతి** పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వీరాపురం, చిడుమురు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేసామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగేదయువతను ఉద్దేశించి అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను



లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, వీరాపురం, చిడుమూరు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**కంబదూరు, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక పాత పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఎదురుగా ఉన్న సందులో దాదు, చెప్పులు షాప్ దగ్గర విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. అది ఎప్పుడు ఎవరి మీద ఏ విధంగా ప్రమాదం తలపెడుతుందో నని భయాం దోళనకు గురికాల్సిన పరిస్థితి ఏర్పడింది విద్యుత్ స్తంభానికి కింద భాగాన పూర్తిగా తుప్పు పట్టి అరిగిపోవడంతో ముట్టు కుంటే పడుతుందనే విధంగా తయారయింది ముఖ్యంగా ఇక్కడ ఎక్కువగా రద్దీగా ఉండే ప్రాంతము ప్రతి శనివారము వారపు సంత జరుగుతుంది. అధిక సంఖ్యలో జనంతో కిటికీట్లాడిపోతుంది ఇటువంటి ప్రదేశంలో ఇలా ఉండడం గమనార్హం సంబంధిత విద్యుత్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదన్నారు . విద్యుత్ అధికారులకు పలుమార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయమై కళ్యాణదుర్గం డి ఈ చక్రవర్తి ని వివరణ కోరగా తక్షణమే మరమ్మత్తులు చేసి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నేడు రైతు సోదరులందరికి గ్రామ సభ



**దువ్వూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం లో రి సర్వే ఐదోవ విడతలో భాగంలో దువ్వూరు గ్రామ సచివాలయం -1 లో సోమవారం గ్రామ సభ జరుగుతు న్నట్లు తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.నేడు ఉదయం పది గంటలకు దువ్వూరు గ్రామ సచివాలయం-1 నందు గ్రామ సభలో దువ్వూరు గ్రామ రెవిన్యూ పొలం రైతులందరూ గ్రామ సభకు హాజరుకావాలని కోరారు.రి సర్వే ఐదోవ విడత బుధవారం నుంచి మొదలవుతుందని తహసీల్దార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో రుద్రంపల్లి రైతు మృతి



**పండిన పంట మార్కెట్కు తరలిస్తుండగా మృతి**

**కుందుర్పి రిపోర్టర్ హేమంత్ ఏప్రిల్ 12 వ తేదీ ( ప్రజా జ్యోతి )** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం రుద్రం పల్లి గ్రామా నికి చెందిన, మహాలింగ (53) అనే రైతు శనివారం ఏప్రిల్ 11వ తేదీ తన పొలంలో పండిన చిలకడదుంపలను బొలెరో వాహనంలో హైదరాబాద్ కు తరలిస్తుండగా కర్నూలు,ఇటుకల గ్రామం వద్ద హైవే సమీపంలో రాత్రి 1 గంటల సమయంలో ప్రమాదం జరిగింది ఈ ఘటనలో మహాలింగా అనే రైతు అక్క డికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వెళుతూ రైతు విగతజీవిగా మారడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది కుటుంబ సభ్యులు భార్య లక్ష్మీదేవి (45) ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు (25) కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఆదుకో వాలని కోరుకుంటూ వాపోయారు. వివరాల్లోకి వెళితే ప్రమాదం ఎలా జరిగింది అనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది



## అంబేద్కర్ జయంతి నాడు మద్యనిషేధ దినంగా ప్రకటించాలి...



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి** .(గొల్ల ప్రోలు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సంద ర్భంగా మద్యనిషేధ దినం గా ప్రకటించాలని మద్య పాన వ్యతిరేక ప్రచార కమిటీ, అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సాయంత్రం గొల్లప్రోలు పట్టణంలోని ఎస్సీ పేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎన్. సూర్యనారాయణ మాట్లాడుతూ మద్యం కారణంగా అనేక కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రమాదాలు పెరిగి పలువురు వికలాంగులవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున మద్యపానాన్ని పూర్తిగా నివారించి, స్వీయ నియంత్రణ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఏలేటి నాని బాబు, మద్యపాన వ్యతిరేక కమిటీ నాయకులు గుర్రాల ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఈరుగుల్ల ప్రసాద్, జాన్ భాస్కర్, ఆర్. అఖిల్, ప్రణీత్, బి. సాత్విక్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన పార్టీ కార్యకర్తలకు కష్ట సుఖాలలో భాగస్వామిని అవుతా

రాయచోటి పట్టణం టిడిపి కార్యాలయం నందు మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ క్లస్టర్లు,యూనిట్,బూత్ నెంబర్లతో ఆత్మీయ సమావేశం

కుమ్ములాటలు వద్దుకలిసి కట్టుగా పని చెయ్యండి మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని గడప గడపకు తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలి

పార్టీలో ఉండే వారే ఒక్కరి పై ఒక్కరి పిర్యాదులు కాకుండా అభివృద్ధి పై దృష్టి పెట్టాలి గత ప్రభుత్వం పై వ్యతిరేకంమనం అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాక్షించారు

నేను టీడీపీలో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అయ్యాను ప్రతి టీడీపీ కార్యకర్త,నాయకుడు చిత్తశుద్ధితో పని చెయ్యండి అంతర్గత విబేధాలు వద్దు

ఒక సారి అధికారం కోల్పోతే ఎలాంటి కష్టనష్టాలు పడతామన్నది ఆత్మపరిశీలన చేసుకొని పని చెయ్యండి

వైసీపీ వాళ్లకు విమర్శించే,ప్రశ్నించే ధైర్యం లేదు మన పార్టీలో ఉన్నవారే మనకు శత్రువులుగా తయారవుతున్నారు.

మీ వ్యక్తిగత విషయాల ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి పరిష్కరించడానికి కృషి చేస్తాను

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి నేనైనా ,మీరైనా పార్టీ సిద్ధాంతాలను,ప్రతిష్ఠను పెంపొందించేలా పని చెయ్యాలి





**రాయచోటి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా న్యాయం చేసే బాధ్యత నాదేనని భరోసానిచ్చారు ఏపీ రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలని టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్లు,బూతు మెంబర్లు తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.అదే విధంగా గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మన ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని కూడా ప్రజలకు వివరించాలన్నారు. మనల్ని వైసీపీ నేతలు విమర్శించడం, ప్రశ్నించడం వంటి ధైర్యం చేయలేదు.కానీ మన పార్టీలో ఉన్నవారే కొంత మంది విమర్శించడం పని పెట్టుకోవడం దురదృష్టకరమన్నారు.మన పార్టీ నేతలే ఒకరి పై ఒకరు విమర్శించుకోవడం,పిర్యాదులు చేయడం మానుకోవాలి హితవు పలికారు.మీ సమస్యలను నా దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కొంతమంది పోద్బలంతోనే వైసీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామె తప్ప నాకు ఎటువంటి వ్యక్తిగతంగా పార్టీలోకి ఆహ్వానించాల్సిన అవసరం లేదని అన్నారు..నేతల మధ్య వ్యక్తిగత విమర్శలు మానుకొని మన అభివృద్ధి సంక్షేమం పైన దృష్టి పెట్టాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. కోట్లాది రూపాయలతో రాయచోటి నియోజకవర్గంలో దేవాలయ నిర్మాణాలైతేనేమి రోడ్లు అయితేనేమి డ్రైనేజీ నైట్ ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మనం చేసే అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలియజేయడం మన హక్కు అని అన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని భయాందోళన పడాల్సిన అవసరం లేదు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. ఇంకా కొంతమంది పని గట్టుకొని మన దగ్గరే ఉంటూ మనకే హాని కలిగిస్తున్నారని అటువంటి వారికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఇప్పటికైనా టిడిపి కుటుంబ సభ్యులంతా కలిసి మెలిసి పని చేస్తూ రాబోవు స్థానిక సంస్థల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## డ్రగ్ ఫ్రీ ఏపీ లక్ష్యంగా దాండీ మార్చ్ 2.0 ప్రారంభం





**బాపట్ల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తూ డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో దాండీ మార్చ్ 2.0 సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపిఎస్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరూ వీటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఈ సైకిల్ యాత్ర ప్రారంభమై, ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. యాత్రలో పాల్గొన్నవారు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ సమాజంలో మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వైబ్రేంట్స్ అఫ్ కాలం, సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాత్ర ఏప్రిల్ 6 నుండి 22 వరకు కొనసాగనుంది.

## మెలియాపుట్టి తవ్వకాలలో వెలసిన అయ్యప్ప స్వామి విగ్రహం



**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి ఏప్రిల్ 12** స్థానిక మెలియాపుట్టి మండల కేంద్రంలో తవ్వకాలలో సాయిరాం మందిరంకు తూర్పున కు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహం వెలిసింది.అక్కడ విచ్చేసిన మేకల కాపరి మేకలు తోలుకుంటూ ఇద్దరు పిల్లలు అక్కడకు వచ్చి అక్కడ ఏదో ఉంది అని ఒకరి కొకరు మాట్లాడుకుంటూ అక్కడ ఒక చెయ్యి లాంటిది మీదకు రావడంతో ఒకరి కొకరు ఆ మట్టి తీయడంతో అక్కడ ఒక బొమ్మలాగ కనిపించింది. ఇద్దరు పిల్లలు భయంతో వాళ్ళ తల్లిదండ్రులకు పిలవడానికి వెళ్లారు. వాళ్ల తల్లిదండ్రులు కూడా ఆ స్థలానికి చేరుకున్న తర్వాత ఆ విగ్రహానికి బయటికి తీసి,నీళ్లతో కడుగగా, ఆ విగ్రహం మెరుస్తూ సాక్షాత్తూ శబరిమల అయ్యప్ప స్వామి చూసినట్టుగా ఉండడంతో అక్కడికి చేరిన భక్తులు, అలాగే గ్రామ ప్రజలు, బయట గ్రామం నుంచి వచ్చిన భక్తులు తండోప తండలుగా అక్కడికి చేరి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారిని తిలకించి ఆశీర్వాదం పొందుతున్నారు.

## రామాపురం ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష విజయవంతంగా నిర్వహణ



**రామాపురం ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** రామాపురంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి స్కూల్ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంది. పరీక్ష కేంద్రంలో తగిన సౌకర్యాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. అధికారులు పరీక్షా ప్రక్రియను పర్యవేక్షిస్తూ కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేశారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఈ ప్రవేశ పరీక్ష ముఖ్యమైనదని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో కలిసి పరీక్ష కేంద్రానికి చేరుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు 107 మంది విద్యార్థులకు గాను 101 మంది విద్యార్థులు హాజరైయ్యారు.పరీక్ష ఫలితాలు త్వరలోనే ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. విజయవంతంగా పరీక్ష రాసిన విద్యార్థులకు స్థానాలు కేటాయించబడతాయని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఆనారోగ్యాల కుటుంబాలకు కొండంత భరోసా

**67 మంది లబ్ధిదారులకు 50.30 లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజకవర్గం లోని 1027 మంది లబ్ధిదారులకు సుమారు 11.70 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశాం**

**పార్టీలు,కులమతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సీ ఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి చెక్కులు పంపిణీ..మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యాల కుటుంబాలకు కొండంత భరోసా ఇస్తుందన్నారు ఏపీ రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయం నందు 67 మంది లబ్ధిదారులకు 50.30 లక్షలు రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి శ్రేణులతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కోట్లాది రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు.మనం చేసే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.గతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందాలంటే అనేక ఇబ్బందులు పడేవారిని ఆరోపించారు.ప్రస్తుతం అటువంటి సమస్యలు లేకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి జిల్లా స్థాయి హాస్పిటల్ లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఘనతే అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు..



**కంబదూరు ఏప్రిల్12 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని తిప్పేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రమణ, ఆహ్వానం మేరకు ఆదివారం తిప్పేపల్లి గ్రామంలో ఆయన నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్, గాజుల శ్రీరాములు, దండా వెంకటేశులు, మండల కన్వీనర్ శివన్న, క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గీదరా ధర్మారెడ్డి కుమారుని వివాహ నిక్షితార్థ వేడుకలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని చిత్తూరు-మదనపల్లి బైపాస్ రోడ్ నందు గల అభి కళ్యాణ మండపంలో గాలివీడు మండలం, ప్యారంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గీదర ధర్మారెడ్డి కుమారుడు మరియు చిన్నమండెం మండలం, వండాడి గ్రామానికి చెందిన వైవి నాగిరెడ్డి కాలేజ్ అధినేత జయప్రకాశ్ రెడ్డి కూతురు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు సత్తెమ్మ ఆలయం దర్శించుకున్న టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు కొత్తపేట వెలిసిన సత్తెమ్మ తల్లిని ఆదివారం టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు అమ్మవారిని నేరుగా గర్భగుడికి వెళ్లి అమ్మవారిని దర్శనం చేసుకొని ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. సత్తెమ్మ తల్లిని దర్శించుకోవడం నా అదృష్టం అని ఆయన తెలిపారు. ఆలయ వేద పండితులు ఆయనను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే భజన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి భక్తి పాటలను పాడారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని గొల్లప్రోలు ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో అమ్మవారు ప్రజలను చల్లగా చూడాలని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 20 న విశ్వగురు బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన

వైభవంగా బసవేశ్వర విగ్రహ ఊరేగింపు

**బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపనకు ఉపాధ్యాయుల భారీ విరాళం**



**హొళగుంద, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న విశ్వగురు బసవ జయంతి వేడుకలకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.ఈ నేపథ్యంలో కొల్లాపూర్ నుండి తెప్పించిన బసవ విగ్రహం ఆదివారం గ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా భజన బృందాలు, కోలాటాల మధ్య పురవీధుల గుండా బసవ విగ్రహాన్ని వైభవంగా ఊరేగించారు. ఊరేగింపు అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కట్టపై ఉంచారు. ఈ నెల 20వ తేదీన కర్ణాటకకు చెందిన పూజ్య గురువుల సమక్షంలో శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా హొళగుందకు చెందిన ఉపాధ్యాయులు తమ ఉదారతను చాటుకున్నారు. ఇటీవల మెగా డి ఎస్ సి లో ఎంపికైన కొత్త ఉపాధ్యాయులతో పాటు,గతంలో ఎంపికై విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు కలిసి ?65,000 నగదును విరాళంగా సేకరించారు. ఈ మొత్తాన్ని ఆదివారం హొళగుంద వీరశైవ కమిటీ సభ్యులకు అందజేశారు.హొళగుందలో చదువుకుని, ప్రస్తుతం విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా ఈ ఆర్థిక సహాయం అందించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహాయం అందించిన హొళగుంద మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల వీరశైవ బంధువులకు,విరాళం అందించిన ఉపాధ్యాయులకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విరాళం అందించిన ప్రతి ఒక్కరి కుటుంబంపై ఆ మహాదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# ఉట్నూర్ బస్‌డిపోపై చిన్నచూపు

**కొత్త బస్సులు కరువు.. పాత బస్సులే దిక్కు**

**భారీ రిపేర్లకు ఆదిలాబాద్ పోవాల్సిందే..**



**ఉట్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ బస్‌డిపోపై సర్కారు చిన్నచూపు చూస్తున్నది. మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో 1993 మార్చి 13న బస్‌డిపోను ప్రారంభించింది. ఉట్నూర్ డిపో ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ పట్టణాలకు మధ్యలో ఉండడం, ఎటుచూసిన 60 నుంచి 100 కిలోమీటర్ల దూరం ఉండడంతో మంచి ఆదరణ లభించింది. హైదరాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, బెల్లంపల్లి, మహారాష్ట్రలోని యావత్మాల్ వంటి ప్రాంతాలకు బస్సులు నడపడం, రైలు మార్గం లేకపోవడంతో మంచి ఆదాయాన్ని సమకూర్చుకున్నది. ప్రభుత్వాలు మారుతున్న కొద్ది డిపోపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. గతంలో 45 బస్సులతో నడిచిన డిపో కేవలం 20 సొంత, 16 ప్రైవేట్ బస్సులతో నడుపుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొత్త బస్సులు, కొత్త రూట్లు పెరగకపోవడంతో 2022 సంవత్సరంలో డిపోను ఎత్తివేశారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆందోళనలు మిన్నంటడంతో సబ్‌డిపోగా నడుపుతున్నారు. డిపోకు మేనేజర్ లేకపోగా.. ఆదిలాబాద్ డిపో మేనేజర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. బస్సులకు మరమ్మతు అయితే ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే. చిన్న చిన్న మరమ్మతును మాత్రం ఇక్కడి మెకానిక్‌లతో చేయిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు కొత్త బస్సులు వస్తున్న ఉట్నూర్ డిపోకు రెండు మాత్రమే వచ్చాయి. ఇక ఎలక్ట్రిక్ బస్సుల ఊసేలేదు. ఆదాయం పెంచే ఆలోచనలో ఆర్టీసీ లేకపోవడం బాధాకరం.జ౯ఎ ఢ ాశీఝ్రీ +బఱఅవం

## ఆదాయం రూట్లపై పట్టింపేదీ?

గతంలో ఉట్నూర్ డిపోకు కడెం వయా హైదరాబాద్, కరీంనగర్ వయా హైదరాబాద్, నిర్మల్, నిజామాబాద్, చెన్నూర్, బెల్లంపల్లి, జగిత్యాల పట్టణాలకు బస్సులు నడపడంతో ఆదాయంతోపాటు సరుకులు సరఫరా అయ్యేవి. డిపో పునఃప్రారంభం తర్వాత ఆర్టీనరీ పాత బస్సులను మాత్రమే ఉంచి ఎక్స్‌ప్రెస్‌లను ఇతర డిపోలకు పంపించారు. ఉన్న ఆర్డినరీ బస్సులకు వచ్చే ఆదాయంతోపాటు రిపేర్లు అదేస్థాయిలో వస్తూ నష్టాన్ని మిగిల్చాయి. దీనికితోడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మీ పథకం 'బస్సులు ఫుల్.. ఆదాయం నిల్'గా మార్చాయి. మహాలక్ష్మీ స్కీం రీయింబర్స్‌మెంట్ ఆలస్యం కావడంతో నష్టాలే మిగిలాయి. మళ్లీ డిపోకు ఆదాయాన్ని పెంచేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఉట్నూర్ బస్టాండ్ ప్రధాన రహదారికి అనుకొని ఖాళీ స్థలం ఉంది. ఇందులో షెట్టర్లు, షాపింగ్ మాల్స్ నిర్మిస్తే ఆదాయం పెరిగే అవకాశం ఉంది. కనీసం.. 50కిపైగా ప్రధాన రహదారికి అనుకొని షట్టర్లు నిర్మించే అవకాశం ఉంది. కోట్ల రూపాయల విలువ చేసే భూమి ఉన్న పట్టించుకోవడం లేదు.

## ప్రైవేట్‌కే మక్కువ

ఆర్టీసీ యాజమాన్యం డిపోలను ప్రైవేట్ పరం చేసేందుకే ఆసక్తి కనబరుస్తున్నది. ఉట్నూర్ డిపోలో 20 ఆర్టీసీ బస్సులు ఉండగా.. 16 ప్రైవేట్ వాహనాలు ఉన్నాయి. ప్రైవేట్ వాహనాలకు డ్రైవర్, డీజిల్‌తోపాటు మెకానిక్ ఖర్చు కూడా ఉండకపోవడంతో ఎక్కువగా ప్రైవేట్‌కే మొగ్గు చూపుతున్నారు. ఉట్నూర్ డిపో నుంచి సరైన బస్సులు హైదరాబాద్‌కు నడపకపోవడంతో సుమారు నాలుగు ప్రైవేట్ వాహనాలు నడుపుతూ ఆదాయానికి గండికొడుతున్నారు. ఉన్న వాహనాలు పాతబడడం, సరైన మెయింటెనెన్స్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలకే మొగ్గు చూపుతున్నారు. ఆర్టీసీ చార్జీలు తక్కువ ఉన్నా ప్రైవేట్‌నే ఆశ్రయిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ



**నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల్లో రైతుల నిలువు దోపిడీ ఆగడం లేదు. తాలు పేరుతో క్వింటాకు 10 నుంచి 12 కిలోల తరుగుకు ఒప్పుకుంటే దిగుమతి చేస్తామని, లేకుంటే దిగుమతి చేసుకోమని బాహటంగానే చెబుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో వారం రోజులుగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిలిచిపోయాయి. ఇంత జరుగుతున్నా డీటీసీఎస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన యాసంగి ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ఓ వైపు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అధికారుల అలసత్వం కారణంగా రైతులు అవస్థలు పడుతుంటే, మరో వైపు తాలు, తరుగు పేరుతో రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతులను నిండా ముంచుతున్నాయి. నకిరేకల్ మండలంలో గోరెంకలపల్లి, మర్రూర్, మంగళపల్లి, మండలాపురం, చందుపట్ల, చీమలగడ్డ, తాటికల్, బైరెడ్డిగూడెం, కడపర్తి, ఓగోడు, వల్లభాపురం, టేకులగూడెం, నోముల, నెల్లిబండలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 6 కేంద్రాలు మినహా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంతవరకు కాంటాలు ప్రారంభించ లేదు. కాంటా వేసిన లారీలు పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల్లో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ కేంద్రాల నుంచి కాంటా వేసిన ధాన్యాన్ని మండలంలోని పవన్‌సాయి, వినాయక, శ్రీ హరికృష్ణ, శ్రీలక్ష్మీ సరస్వతి, శ్రీ లక్ష్మీసాయి, మహీంద్ర, శ్రీ వైష్ణవి, బీఎంవీ ఆగ్రో, విజయదుర్గ, శివశక్తి ఆగ్రో ఇండస్ట్రీస్, పారాబయిల్డ్ రైస్‌మిల్లులకు పంపుతున్నారు. ఒక్కో రైసు మిల్లు వద్ద 2 నుంచి 3 లారీలు దిగుమతి చేసుకోకుండా నిలిపివేసిన పరిస్థితి నెలకొంది. యాసంగి పంటల్లో కాసింత తాలు ఉన్నప్పటికీ అదే అదునుగా భావించిన కొన్ని పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు తమను తాలు, తరుగు పేరుతో ముప్పుతిప్పలు పెడుతూ నిలువు దోపిడీ చేస్తున్నాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరుగుకు అంగీకరించకుంటే ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు రోజుల తరబడి కేంద్రాల్లో పడిగాపులు కాయాల్సి వస్తోంది. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా... కొనుగోలు కేంద్రాల వద్ద తమకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా సెంటర్లపై క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా డీటీసీఎస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. తాలు తరుగుపై, మిల్లర్లపై, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవు



మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు)కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల నుంచి అదనపు మెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వారం రోజుల్లోనే కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వం, అధికారులకు గడువు విధించారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం వాటిలో సరైన సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థులు మంచి శిక్షణ పొందితే భవిష్యత్తులో సమాజానికి మెరుగైన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మెదక్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మామిళ్ల ఆంజనేయులు. న్యాయవాది జీవన్ రావు, పట్టణ , కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు లింగా రెడ్డి, సురేందర్ గౌడ్,కిష్ట గౌడ్, మాయ మల్లేశం , ఆర్కే శ్రీనివాస్, సంతోష్, సాయి కుమార్, నవీన్, బాలరాజు, శ్రీలత వెంకట్ ,కిరణ్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్!




ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలి.. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య




**చండూర్ :** రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య అన్నారు. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు రైతు కట్కూరి నరసింహ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, టీఎస్ఎం సీహెచ్ నాగయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు కొత్త వంగడాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను రైతులు పండిస్తే లాభసాటీగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతు వేసిన కొత్త రకం వరి పంటను పరిశీలించి రైతు అధిక దిగుబడి సాధించిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతన్న ట్రేడర్స్ డీలర్ దొమ్మాటి స్వామి, సంస్థ ప్రతినిధి నకిరేకంటి సైదులు గౌడ్, రైతులు మారగొని పాపయ్య, వరికుప్పల యాదగిరి, చొల్లేటి దశరథ, ఒట్టి కోటి శ్రీనివాస్, కటుకూరి సత్తయ్య, కారింగు నరసింహ, వరికుప్పల ముత్తయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపల్ల నరసింహ, దేవసారి యాదయ్య, ఓర్సు వెంకన్న, కట్కూరి కృష్ణయ్య, కట్కూరి నరసింహ, వరీకుప్పల వీరయ్య, రేవల్లి మహేష్, కారింగు రాజు, వరికుప్పల వెంకన్న, జక్కలి సిద్దు, నౌసు రాజు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే వాటిని కొనడు.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం



కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుననదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లను అధికారులు సందర్శించాలని సూచించారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుని నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం అని అన్నారు. పలు జిల్లాలలో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలన్నారు.

## వివేకానంద మినీ స్టేడియం అభివృద్ధికి కృషి సమీండ్ల వాణి

**జగిత్యాల :** శారీరక దృఢత్వానికి వాకింగ్ వంటి అలవాట్లు ఎంతో ఉపయోగకరమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన డెయిలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాల అభివృద్ధికి మున్సిపాలిటీ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అవసరాలను చైర్ పర్సన్‌కు వివరించగా, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వాకర్స్ పాల్గొన్నారు.

# బిజినెస్

## టీసీఎస్‌లో కొలువుల జాతర..
## ఈ ఏడాది 25,000 మందికి అవకాశం




ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. అనేక సంస్థలు వేలాది మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. అయితే, టీసీఎస్ మాత్రం ఉద్యోగుల్ని నియమించుకునే పనిలో ఉంది. ఐటీ సేవలు అందిస్తున్న ఇండియన్ కంపెనీ టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్). 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థ 25,000 మంది ఫ్రెషర్స్‌కు అవకాశం కల్పించనుంది. సంస్థ సీఈవో, ఎండీ కే క్రితివాసన్ దీనికి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. డిమాండ్‌కు అనుగుణంగా కాలేజ్ గ్రాడ్యుయేట్లను ఎంపిక చేసుకుంటామని తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. ఒకపక్క ఐటీ కంపెనీలకు అవరోధాలు ఎదురవుతున్నా గత ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ మాత్రం 44,000 మంది ఫ్రెషర్లను నియమించుకుంది. దేశంలో గత ఏడాది అత్యధిక నియామకాలు చేపట్టిన ప్రైవేటు కంపెనీగా కూడా నిలిచింది. కొత్తగా ఎంపికైన ఫ్రెషర్లు పూర్తిస్థాయిలో ఉద్యోగంలో చేరేందుకు తొమ్మిది నెలలు పడుతుంది. 9 నెలల శిక్షణ అనంతరం ఉద్యోగులకు ప్రాజెక్టులు అప్పగిస్తారు. ఇదే సమయంలో 12,000 మందిని తొలగించింది. అయితే, ఉద్యోగుల్ని తొలగించేందుకు ఏఐ కారణం కాదని సీఈవో కే క్రితివాసన్ చెప్పారు. కంపెనీలో బాగా పనిచేసినంత కాలం తొలగింపు ఉండదని ఆయన అన్నారు. సీనియర్ లెవల్ ఉద్యోగుల్ని ఎక్కువగా తొలగించినట్లు చెప్పారు. మరోవైపు టీసీఎస్‌లో ఉద్యోగులకు భారీ స్థాయిలో వేతనాలు పెరగబోతున్నట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీసీఎస్‌కు 40 బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్ దక్కినట్లు తెలుస్తోంది. ఇటీవల నాసిక్ టీసీఎస్‌లో మహిళా ఉద్యోగులపై వేధింపులు వంటి అంశాలతో ఈ సంస్థ వార్తల్లో నిలుస్తోంది.

## బెంజ్ కీలక నిర్ణయం: నాలుగు మోడల్స్‌కు గుడ్‌బై!



ప్రముఖ వాహన తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్.. ఇండియన్ మార్కెట్ నుంచి ఆ-క్లాస్ సెడాన్, జుూూ, జుూదీ, జుూజు ూఖఎలను నిలిపివేసింది. కంపెనీ ఈ నాలుగు మోడళ్లను తన అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా తొలగించింది. మెర్సిడెస్ బెంజ్.. కొత్త ప్రీమియం కార్లను దేశీయ విఫణిలో లాంచ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న నాలుగు మోడల్స్ నిలిపివేసింది. కాగా సంస్థ ఏప్రిల్ 24న మూడవతరం సీఎల్‌ఏ కారును లాంచ్ చేయనుంది. మార్చి 2021లో ప్రారంభమైన ఏ-క్లాస్ లిమౌసిన్, గతంలో భారతదేశంలో అత్యంత సరసమైన మెర్సిడెస్-బెంజ్‌గా ఉండేది, దీని ధరలు రూ. 44.46 లక్షల నుంచి రూ. 45.92 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉండేవి. దాని ఉత్పత్తి నిలిపివేయడంతో, ఇప్పుడు +ూూ ూఖం ఈ స్థానంలోకి చేరనుంది. ఈ కారు ధరలు సుమారు రూ. 51.80 లక్షల నుంచి రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. దీన్నిబట్టి చూస్తే బెంజ్ కారు ప్రారంభ ధర పెరిగినట్లు స్పష్టమవుతోంది. జీఎల్‌ఏ కారుకు ఎలక్ట్రిక్ ప్రతిరూపంగా నిలిచిన జుూూ, భారతదేశంలో మెర్సిడెస్-బెంజ్ యొక్క అత్యంత సరసమైన బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం, దీని ప్రారంభ ధర సుమారు రూ. 66 లక్షలు. మెర్సిడెస్ బెంజ్ లాంచ్ చేయనున్న కొత్త ఎలక్ట్రిక్ కారు జుూూ జుం 800-వోల్ట్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇది భారతదేశంలో లాంచ్ కానున్న దీని ఎంట్రీ-లెవల్ 85ఎౌష్త్ర 250ం వెర్షన్, ఔూ సైకిల్ ప్రకారం.. సుమారుగా 792 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. వెనుక భాగంలో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 272 హార్స్ పవర్ ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల సీఎల్‌ఏ ూ 250ం కేవలం 6.7 సెకన్లలో పూర్తిగా ఆగి ఉన్న స్థితి నుండి 100 కిమీ/గం వేగాన్ని అందుకోగలదు.

# దివాలా తీసిన జేపీఎల్ కొనుగోలు.. అదానీకే 'జై'!




**న్యూఢిల్లీ:** దివాలా తీసిన తమ సంస్థ జేపీఎల్ కొనుగోలుకి సంబంధించి అదానీ గ్రూప్ వైపై జేపీ గ్రూప్ వ్యవస్థాపకుడు జైప్రకాశ్ గౌర్ మొగ్గు చూపారు. గౌతమ్ అదానీ సారథ్యంలో గ్రూప్ పురోగమించగలదని విశ్వసిస్తున్నట్లు ఆయన తెలిపారు. రుణదాతల కమిటీ (సీవోసీ), దివాలా పరిష్కార నిపుణుడు పారదర్శకంగా బిడ్డింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు గౌర్ పేర్కొన్నారు. ఇందులో పాల్గొన్నందుకు అదానీ గ్రూప్, వేదాంత గ్రూప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. అదానీ గ్రూప్‌ను సీవోసీ ఎంపిక చేయడాన్ని తాను గౌరవిస్తున్నట్లు పేర్కొన్నారు. బిడ్డింగ్‌లో తాము గెల్చినట్లు రాతపూర్వకంగా ధృవీకరించిన తర్వాత, దానికి భిన్నంగా అదానీ గ్రూప్‌ను విజేతగా ప్రకటించారంటూ పోటీ సంస్థ వేదాంత చీఫ్ అనిల్ అగర్వాల్ ఆరోపించిన నేపథ్యంలో గౌర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రూ. 57,185 కోట్ల రుణాలు బాకీ పడటంతో 2024 జూన్‌లో జేపీఎల్‌పై దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైంది. రూ. 14,535 కోట్ల అదానీ గ్రూప్ బిడ్‌కు గతేడాది నవంబర్‌లో సీవోసీ ఆమోదించగా, మార్చి 17న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (అలహాబాద్ బెంచ్) కూడా ఆమోదముద్ర వేసింది. అయితే, రూ. 17,926 కోట్లకు బిడ్ చేసిన వేదాంత, దీన్ని సవాలు చేస్తూ అపీలేట్ ట్రిబ్యునల్ ఎన్‌సీఎల్‌ఏటీని ఆశ్రయించింది. ప్రస్తుతం దీనిపై ఎన్‌సీఎల్‌ఏటీ విచారణ చేపట్టినప్పటికీ, ఎన్‌సీఎల్‌టీ నిర్ణయంపై మధ్యంతర స్టే విధించడానికి నిరాకరించింది.

# మన ఆయిల్, గ్యాస్..
# ఎంత ఖర్చయినా తెచ్చుకుందాం




న్యూఢిల్లీ: సంప్రదాయ ఇంధన సరఫరాల కోసం పశ్చిమాసియా దేశాలపై అధికంగా ఆధారపడడంపై అప్రమత్తత అవసరమని ఓఎన్‌జీసీ చైర్మన్, సీఈవో అరుణ్ కుమార్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్ తన చమురు దిగుమతుల్లో సగం మేర, గ్యాస్ అవసరాల్లో 30 శాతం, ఎల్‌పీజీ అవసరాల్లో 85--90 శాతాన్ని మధ్యప్రాచ్య దేశాల నుంచి సమకూర్చుకుంటున్నట్టు చెప్పారు. పశ్చిమాసియాలో సంఘర్షణల కారణంగా దశాబ్దాలలో ఎన్నడూ లేనంతటి ఇంధన సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటున్న తరుణంలో అరుణ్ కుమార్ సింగ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు ప్రాధాన్యం నెలకొంది. పశ్చిమాసియా మనకు సమీపంలో ఉండడంతో అక్కడి వనరులను సులభంగా పొందొచ్చనుకోవడాన్ని కొంత సందేహంగానే చూడాలన్నారు. ఇంధన భద్రతపై పీఎన్‌జీఆర్‌బీ నిర్వహించిన సదస్సులో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ క్రమం మారుతోందని, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో ఇంధన భద్రతపై దీర్ఘకాలం నుంచి ఉన్న అంచనాలు మారిపోతున్నాయంటూ హెచ్చరించారు. కనుక దేశీయంగా ఉత్పత్తిని పెంచుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ ఆయిల్, గ్యాస్ ఉన్నా.. ఎంత ఖర్చు అయినా దాన్ని వెలుగులోకి తెచ్చుకోవాలంటూ.. సంక్షోభంలో మనకు ఎవరూ సాయం చేయరన్నారు. అలాగే, దేశంలో ఇంధన నిల్వల సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వజ్రాలకు పెరుగుతున్న డిమాండ్



ముంబై: దేశీయంగా సహజసిద్ధమైన వజ్రాభరణాల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2030 నాటికి ఇది రూ. 1.50 లక్షల కోట్లకు చేరనుంది. పటిష్టమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, మారుతున్న వినియోగదారుల అభిరుచులు ఇందుకు దోహదపడనున్నాయి. డిబీర్స్ గ్రూప్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. భారత్‌లో నేచురల్ డైమండ్ జ్యుయలరీ మార్కెట్ భారీ వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని రిపోర్ట్ పేర్కొంది. డైమండ్స్ అనేవి వివాహంలాంటి సంప్రదాయ సందర్భాలకే పరిమితం కాకుండా రోజువారీ ధరించేందుకు కొనుగోలు చేసే ఉత్పత్తుల కేటగిరీలోకి చేరుతున్నాయని వివరించింది. మహిళల్లో ఆర్థిక స్వాతంత్రం పెరుగుతుండటం, జనరేషన్ జెడ్, మిలీనియల్స్ ఆకాంక్షలు ఇందుకు తోడ్పడుతున్నాయి. ఈ వర్గం వాటా మొత్తం మార్కెట్ విలువలో 86 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. వజ్రాలకు డిమాండ్ కేవలం మెట్రోల్లోనే కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు కూడా గణనీయంగా కనిపిస్తోంది. వ్యక్తిగత ఆదాయాలు పెరిగే కొద్దీ కొత్త తరం వినియోగదారులు సిసలైన, అరుదైన, సహజసిద్ధమైన వజ్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని డిబీర్స్ గ్రూప్ గ్లోబల్ ఎస్‌వీపీ శ్వేతా హరిత్ తెలిపారు.

# ఆర్‌సీబీ ధనాధన్..
# సాల్ట్, కోహ్లీ, పటిదార్ వీర విహారం

**ముంబైపై బెంగుళూరు అద్భుత విజయం**



**ముంబై:** డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన హైస్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై అద్భుత విజయం సాధించింది. ప్రముఖ సింగర్ ఆశా భోంస్లేకు ఘన నివాళులు అర్పించిన ఇరు జట్ల ప్లేయర్లు నల్లరిబ్బన్లు ధరించి మ్యాచ్ బరిలో దిగారు. టాస్ గెలిచిన ముంబై..ఆర్‌సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. వరుస మ్యాచ్‌ల్లో విఫలమవుతున్న ఫిల్ సాల్ట్(36 బంతుల్లో 78, 6ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, విరాట్ కోహ్లీ(38 బంతుల్లో 50, 5ఫోర్లు, సిక్స్), రజత్ పటిదార్(20 బంతుల్లో 53, 4ఫోర్లు, 5సిక్స్‌లు) అర్ధసెంచరీలతో ఆర్‌సీబీ 20 ఓవర్లలో 240/4 స్కోరు చేసింది. ముంబైపై ముంబైలో ఆర్‌సీబీకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. లక్ష్యఛేదనలో ముంబై 20 ఓవర్లలో 222/5 స్కోరు చేసింది. రూథర్‌ఫర్డ్(31 బంతుల్లో 71 నాటౌట్, ఫోర్, 9సిక్స్‌లు)ఒంటరిపోరాటం చేశాడు.

**సాల్ట్ విజృంభణ..**

బౌల్ట్ బౌలింగ్‌లో డీప్ స్క్వేర్ లెగ్‌లో కోహ్లీ కండ్లు చెదిరే రీతిలో సిక్స్‌తో ఖాతా తెరువగా, తానేం తక్కువ కాదన్నట్లు సాల్ట్ కూడా జత కలువడంతో పరుగుల వరద మొదలైంది. ముఖ్యంగా సాంట్నర్ వేసిన ఐదో ఓవర్‌లో సాల్ట్ హ్యాట్రిక్ సిక్స్‌లకు తోడు ఫోర్‌తో 22 పరుగులు పిండుకున్నాడు. ఇక లాభం లేదనుకుని బుమ్రాను దించగా ఆరు పరుగులు వచ్చినా పవర్‌ప్లే ముగిసే సరికి వికెట్ కోల్పోకుండా 71 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన మయాంక్‌ను హ్యాట్రిక్ ఫోర్లకు తోడు సిక్స్‌తో సాల్ట్ మరోమారు చెలరేగి 25 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని శార్దుల్ విడదీయడంతో తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. సాల్ట్ ఔటైనా..కోహ్లీ, పటిదార్ అదే దూకుడు కొనసాగించారు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు బౌండరీలు బాదడంతో వాంఖడే స్టేడియం హోరెత్తిపోయింది.

**రూథర్‌ఫర్డ్ పోరాడినా:**

భారీ లక్ష్యఛేదనలో ముంబైకి రోహిత్‌శర్మ(19) రిటైర్డ్‌హార్ట్ రూపంలోఎదురుదెబ్బ తగిలింది.మిడిలార్డర్‌లో సూర్యకుమార్(33), హార్దిక్(40) ఆకట్టుకున్నా.. లాభం లేకపోయింది. ఆఖర్లో రూథర్‌ఫర్డ్..ఆర్‌సీబీ బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటూ ఏకంగా తొమ్మిది సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. సహచరుల సహకారం లేకపోయినా రూథర్‌ఫర్డ్ పోరాటం ఆకట్టుకుంది.

**సంక్షిప్త స్కోర్లు**

బెంగళూరు: 20 ఓవర్లలో 240/ 4(సాల్ట్ 78, పటిదార్ 53, శార్దుల్ 1/32, హార్దిక్ 1/39),
ముంబై: 20 ఓవర్లలో 222/5(రూథర్‌ఫర్డ్ 71 నాటౌట్, హార్దిక్ 40, సుయాశ్ 2/47, రసిక్ 1/23).

## జీటీ జోరు.. నాలుగు వికెట్లతో ప్రసిద్ధ్ విజృంభణ



**లక్నో:** ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. ఆదివారం డబుల్ హెడర్‌లో భాగంగా జరిగిన తొలి పోరులో గుజరాత్ 7 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. లీగ్‌లో పడుతూ లేస్తూ సాగుతున్న లక్నోను వారి సొంత ఇలాఖాలోనే గుజరాత్ ఓటమి రుచిచూపించింది. తొలుత ప్రసిద్ధ్ కృష్ణ(4/28) ధాటికి లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 164/8 స్కోరుకు పరిమితమైంది. ఓపెనర్ మార్క్మ(?ర30) మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ 18.4 ఓవర్లలో 165/3 స్కోరు చేసింది. బట్లర్(37 బంతుల్లో 60, 11ఫోర్లు), కెప్టెన్ శుభ్‌మన్ గిల్(40 బంతుల్లో 56, 6ఫోర్లు, సిక్స్) అర్ధసెంచరీలతో జట్టు విజయంలో కీలకమయ్యారు. గుజరాత్ బౌలర్లు ప్రభావం చూపించిన చోట లక్నో బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. సొంత ఇలాఖాలో తొలుత బ్యాటింగ్ చేస్తూ వరుసగా ఆరోసారి లక్నో ఓటమిపాలైంది. ప్రసిద్ధ్ కృష్ణకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**ప్రసిద్ధ్ పేస్ దాడి:**

టాస్ గెలిచిన గుజరాత్..లక్నోను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న మిచెల్ మార్ష్(11) మరోమారు నిరాశపరిచాడు. రబాడ బౌలింగ్‌లో సిక్స్‌తో దూకుడు కనబరిచిన మార్ష్ భారీ షాట్ ఆడే క్రమంలో గిల్ చేతికి చిక్కాడు. దీంతో 14 పరుగులకే లక్నో తొలి వికెట్ కోల్పోయింది. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్(18) ఎక్కువసేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. పంత్‌ను అనుసరిస్తూ ప్రసిద్ధ్ బౌలింగ్‌లో మార్క్మ కూడా పెవిలియన్ చేరడంతో లక్నో 69 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ఆయూష్ బదోని(9), నికోలస్ పూరన్(19), సమద్(18), ముకుల్ చౌదరి(18) స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. తనదైన పేస్‌తో మార్క్మను ఔట్ చేసిన ప్రసిద్ధ్..బదోని, పూరన్, ముకుల్‌ను ఔట్ చేసి లక్నోను కోలుకోలేని దెబ్బకొట్టాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ లక్నో బ్యాటర్లకు మూకుతాడు వేశాడు. ఈ క్రమంలో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన లక్నో స్వల్ప స్కోరుకు పరిమితమైంది. బట్లర్, గిల్ బాదుడు: నిర్దేశిత లక్ష్యఛేదనలో గుజరాత్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. ఫామ్‌మీదున్న ఓపెనర్ సాయిసుదర్శన్(15) ఈసారి బ్యాటు ఝులిపించడంలో విఫలం కాగా, కెప్టెన్ గిల్ ఆ బాధ్యతను భుజానేసుకున్నాడు. 45 పరుగులకు సుదర్శన్ వికెట్ కోల్పోయిన టైటాన్స్..గిల్, బట్లర్ బ్యాటింగ్‌తో లక్ష్యం వైపు సాఫీగా సాగింది.

# స్పోర్ట్స్

## ఆఖరి మెట్టుపై తడబడినా..
## రజతంతో చరిత్ర
## సృష్టించిన ఆయుశ్..!



బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి ఆఖరి మెట్టుపై తడబడ్డాడు. అదిరే ఆటతో ఫైనల్ చేరిన ఆయుష్ స్వర్ణానికి బదులు రజతంతోనే సరిపెట్టుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ టైటిల్ పోరులో భారత కుర్రాడి జైత్రయాత్రకు చైనా ఆటగాడు షీ యూ కీ చెక్ పెట్టాడు. మ్యాచ్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన షీ వరస సెట్లలో జోరు చూపించి విజేతగా నిలిచాడు. చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో ఆయుష్ శెట్టి సిల్వర్ మెడల్ సాధించాడు. సెమీస్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఈ కుర్రాడు ఫైనల్లో మాత్రం తేలిపోయాడు. వరస సెట్లలో షీ యూ కీ(చైనా) జోరు ముందు తలవంచిన ఆయుశ్ మ్యాచ్‌ను అప్పగించేశాడు. తొలి సెట్‌ను 8-21తో కోల్పోయిన భారత షట్లర్ రెండో సెట్‌లోనూ పుంజుకోలేదు. 21-10తో గెలుపొందిన షీ పసిడి పతకాన్ని ఎగరేసుకుపోయాడు. 61 ఏళ్ల తర్వాత ఈ లీగ్‌లో పురుషుల సింగిల్స్ ఫైనల్ ఆడిన తొలి భారతీయుడిగా చరిత్రకెక్కిన ఆయుష్ రజతంతో సగర్వంగా స్వదేశానికి రానున్నాడు.

# అప్పుడు లావణ్య.. ఇప్పుడు మృణాల్.. అల్లు అరవింద్ బ్లెస్సింగ్స్

స్టేజ్‌పై సరదాగా మాట్లాడే టాలీవుడ్ ప్రముఖుల్లో నిర్మాత అల్లు అరవింద్ ఒకరు. సినిమాకు సంబంధించిన ఈవెంట్లలో ఆయన స్పీచ్ ఎప్పుడూ నవ్వించేలా ఉంటుంది. అలాగే టాలెంట్ ఉన్న యువ నటీనటులను ప్రోత్సహించేలా ఆయన మాటలు ఉంటాయి. కొన్ని సందర్భాలలో వాళ్ల ప్రేమ విషయాలను కూడా బయటపెడుతుంటాడు. అయితే ఆయనకు తెలిసి అంటాడో తెలియక అంటాడో తెలియదు కానీ.. ఆయన నోటి నుంచి వచ్చిన మాటలు కొన్నిసార్లు నిజమవుతుంటాయి. ఓ సినిమా ఈవెంట్‌లో లావణ్య త్రిపాఠిని ఉద్దేశిస్తూ..'తెలుగు చక్కగా మాట్లాడుతున్నావు.కాబట్టి ఇక్కడ అబ్బాయినే పెళ్లి చేసుకుంటే బాగుంటుంది' అని దీవించగా..ఆయన మాటలే నిజమై.. వరుణ్ తేజ్‌ని పెళ్లి చేసుకుంది. ఇక తాజాగా ఆయన మరో నటిపై కూడా అలాంటి వ్యాఖ్యలే చేశాడు. సీతారామం ఫేం మృణాల్ ఠాకుర్‌ని కూడా తెలుగు అబ్బాయినే పెళ్లి చేసుకోమని సలహా ఇచ్చాడు. తాజాగా ఆయన అడివి శేష్–మృణాల్ జంటగా నటించిన 'డెకాయిట్' మూవీ సక్సెస్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృణాల్ పెళ్లి గురించి ప్రస్తావిస్తూ.. లావణ్య మాదిరే నువ్వు కూడా తెలుగు అబ్బాయినే పెళ్లి చేసుకొని ఇక్కడే సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నాడు. 'ఇంతకు ముందు ఒక అమ్మాయిని(లావణ్య త్రిపాఠి) దీవించాను. ఆమె మా వరుణ్ తేజ్ భార్య అయిపోయింది. అలాగే నువ్వు(మృణాల్) కూడా ఇక్కడ అబ్బాయినే పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నాను. మీరు మాకు(టాలీవుడ్) కావాలి. అందుకే తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నా' అని అరవింద్ నవ్వుతూ అన్నాడు.



# యోధుడిలా అరవింద్ కృష్ణ

అరవింద్ కృష్ణ, చుంకీ పాండే, అర్చనా శాస్త్రి, ప్రిన్స్, దివి ప్రధాన పాత్రల్లో రాకీ షెర్మాన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'కర్మస్థలం'. రాయ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సాయి కార్తిక్ సంగీతాన్ని అందిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ సినిమా నుంచి అరవింద్ కృష్ణ పాత్రకు సంబంధించిన లుక్‌ను, మేకింగ్ వీడియోని షేర్ చేశారు. అరవింద్ కృష్ణ ప్రస్తుతం సూపర్ హీరో పాత్రలతో ఆడియెన్స్‌ను ఆకట్టునేందుకు రెడీ అవుతన్నారు. ఇలాంటి టైంలో ఓ యోధుడిలా 'కర్మస్థలం'లో కనిపించబోతోన్నారు. తాజాగా ఆయన పాత్రకు సంబంధించిన లుక్, మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. ఇక సెట్‌లోనే అరవింద్ కృష్ణ చేస్తున్న వర్కౌట్స్, రిహార్సల్స్ అన్నీ కూడా ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. గుర్రపు స్వారీ కూడా ఈ చిత్రంలో హైలెట్ అయ్యేలా కనిపిస్తుంది. విజువల్స్, బీజీఎం ఈ సినిమాను అదనపు ఆకర్షణ అయ్యేలా ఉంది.



# నవ్వుని నటిస్తూ బతుకుతున్న ప్రతి మగాడి కథ

అడపాదడపా హీరోగా సినిమాలు చేసే తిరువీర్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ 'పాపం ప్రతాప్'. గతేడాది డిసెంబరులో 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' చిత్రంతో హిట్ కొట్టిన ఇతడు.. ఇప్పుడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఈ శుక్రవారమే థియేటర్లలోకి రానుండగా తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. 1998లో గోదావరిలో జరిగే కథగా దీన్ని చూపించారు. ప్రతాప్, బుజ్జమ్మని పెళ్లి చేసుకుంటాడు. కానీ మూడో రోజే ఆమె.. ప్రతాప్‌ని వదిలి వెళ్లిపోతుంది. తర్వాతరోజు పెద్ద మనుషుల దగ్గర పంచాయతీ పెడుతుంది. ఇంతకీ వీళ్లిద్దరి మధ్య ఏం జరిగింది? ప్రతాప్ ఏమైనా చేశాడా? ప్రతాప్‌కే ఏమైనా జరిగిందా అనేదే కాన్సెప్ట్‌లా అనిపిస్తుంది. 'ఒకమ్మాయి ఇల్లు వదిలి వెళ్లిందంటే అబ్బాయి ఏం చేశాడని అడుగుతారు. కానీ ఆ అబ్బాయికి ఏం జరిగిందని ఎవరూ అడగరు' అనే డైలాగ్ ఆసక్తికరంగా అనిపించింది. నవ్వుని నటిస్తూ బతుకుతున్న ప్రతి మగాడి కథ అని చివరో ఓ లైన్ వేశారు.





# 2030 దాకా నేనే నెంబర్‌వన్.. అల్లు అర్జున్ ఆలోచన అదేనా?

స్టార్స్ జీవితంలో ఒక భారీ విజయం దక్కడం సులభమే కావచ్చు... కానీ దానిని నిలబెట్టుకోవడం కొనసాగించడం మాత్రం అంత సులభం కాదు. టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ డమ్ అనేది చాలా అస్థిమితంగా మారింది. ఖచ్చితంగా నెంబర్ వన్ హీరో ఎవరు అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ప్రేక్షకులు ఒక్కో ఏడాది ఒక్కో హీరో చిత్రానికి పట్టం కడుతుండడంతో నెంబర్లాట దోబూచులాటగా మారుతోంది. ఈ పరిస్థితిలో ప్రస్తుతానికి మాత్రం ఇటు కలెక్షన్స్ పరంగా చూసినా అటు రెమ్యునరేషన్ పరంగా చూసినా, అల్లు అర్జున్ నెం1గా నిలుస్తున్నాడనేది నిర్వివాదం. తాజాగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన చిత్రం 'రాకా' కోసం ఏకంగా రూ.300 కోట్ల వరకూ రెమ్యునరేషన్ తీసుకుని సమకాలీన హీరోల్లో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు బన్నీ. ఎవరూ ఊహించని విధంగా అప్పటి వరకూ 5, 6 స్థానంలో ఉన్న స్టైలిష్ స్టార్ కాస్తా ఒక్క ఉదుటున నెం1 ఐకాన్ స్టార్‌గా చేసింది పుష్పరాజ్ పాత్ర. ప్రస్తుతం అల్లు అర్జున్ హవా నడుస్తున్నప్పటికీ ఇది వన్ సినిమా వండర్ అనీ త్వరలోనే మరో టాప్ హీరో నెం1 ఛెయిర్‌ని ఆక్రమిస్తాడని సినీ పండితుల్లో పలువురు భావిస్తున్నారు. మరోవైపు బన్నీ మాత్రం ఈ ఊహాగానాలను పటాపంచలు చేయాలని, తన స్టార్ డమ్‌ని మరింత పెంచే విధంగా పకడ్బందీ ప్రణాళికలు రచిస్తున్నట్టు కనిపిస్తోంది. కనీసం 2030 వరకూ తన ప్లేస్‌ని శాశ్వతం చేసుకునేలా తదుపరి ప్రాజెక్టులను ఆయన జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాడు. పుష్ప తర్వాత అల్లు అర్జున్ ఎంపికలు చూస్తే ఆ విషయం సులభంగా అర్ధమవుతుంది. జవాన్ లాంటి భారీ హిట్ ఇచ్చిన అట్లీని తన తదుపరి సినిమాకు ఎంపిక చేసుకోవడం ద్వారా తన భవిష్యత్తు ప్రయాణం ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పాడు. ఆ తర్వాత దక్షిణాదిలో భారీ హిట్స్‌కి కేరాఫ్‌గా నిలిచిన లోకేష్ కనగరాజ్, అదే విధంగా మళయాళ పరిశ్రమకు చెందిన బాసిల్ జోసెఫ్‌లను ఐకాన్ స్టార్ జోడీ కట్టడానికి నిర్ణయించుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా అల్లు అర్జున్ ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా వంటి ప్రముఖ దర్శకులతో సైతం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అందుతున్న సమాచారం ప్రకారం, అతని రాబోయే ప్రాజెక్ట్‌లతో ముడిపడి ఉన్న ఇతర పేర్లలో త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. మొత్తంగా చూస్తే విభిన్నమైన జానర్‌ల మిశ్రమాన్ని అందించడం ద్వారా భారతీయ చిత్రసీమలో తనదైన హవాను ఆయన కొనసాగించాలని ఆలోచిస్తున్నట్టు అర్ధం అవుతుంది.



# యాంకర్ విష్ణుప్రియపై అసభ్య కంటెంట్ ఆరోపణలు..

## ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు...

యాంకర్ విష్ణుప్రియ భీమినేని చుట్టూ సోషల్ మీడియాలో కొత్త వివాదం చెలరేగింది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అసభ్యకర కంటెంట్‌ను ప్రోత్సహిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తడంతో, ఏఐఎస్ఎఫ్ నాయకులు పోలీసులను ఆశ్రయించారు. శనివారం విజయవాడలోని సూర్యారావుపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏఐఎస్ఎఫ్ నేతలు అధికారిక ఫిర్యాదు సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ నేతృత్వంలో ఈ ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అర్ధనగ్న వీడియోలు వీక్షించాలంటే సభ్యత్వ రుసుము చెల్లించాలని విష్ణుప్రియ ప్రచారం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నేతలు ఆరోపించారు. టెలివిజన్ షోల ద్వారా మంచి గుర్తింపు పొందిన ఒక ప్రజాప్రతినిధి స్థాయి సెలబ్రిటీ, ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించడం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తులు డబ్బు కోసం ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ తరహా కంటెంట్ వల్ల సమాజంలో నైతిక విలువలు దెబ్బతింటాయని వారు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఏఐఎస్ఎఫ్ నేతలు రెండు ప్రధాన డిమాండ్లు చేశారు. విష్ణుప్రియ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తక్షణమే నిలిపివేయాలి, అలానే ఐటీ చట్టం మరియు సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేసిన సమయంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దీపక్, సిద్దు, మనోజ్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణులను సహించబోమని, అవసరమైతే న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. సోషల్ మీడియా కంటెంట్‌పై బాధ్యత, నైతికత అంశాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ వ్యవహారంపై పోలీసులు ఎలా స్పందిస్తారు? విష్ణుప్రియ నుంచి ఎలాంటి క్లారిటీ వస్తుంది? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బాక్సాఫీస్ దగ్గర 'డెకాయిట్' దూకుడు.. అడివి శేష్ కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్



టాలీవుడ్ హీరో అడివి శేష్ నటించిన తాజా చిత్రం డెకాయిట్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. విడుదలైన మొదటి రోజునుంచే మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రెండు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిత్రం అడివి శేష్ కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలవడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా తొలి రెండు రోజుల్లోనే సుమారు రూ.28 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. మొదటి రోజు రూ.15 కోట్లు, రెండో రోజు రూ.13 కోట్లు రాబట్టడం ద్వారా ఈ సినిమా మంచి కలెక్షన్లను కొనసాగిస్తోంది. ఇక హిందీ వెర్షన్ కూడా ఆశించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. మొదటి రోజు రూ.1.3 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, రెండో రోజు రూ.1.75 కోట్లకు పెరగడం గమనార్హం. సాధారణంగా రెండో రోజు డ్రాప్ కనిపించే సందర్భాల్లో, ఈ సినిమా మాత్రం గ్రోత్ నమోదు చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అంతేకాదు, విదేశాల్లో కూడా 'డెకాయిట్' మంచి రన్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో బలమైన వసూళ్లు సాధిస్తూ, ఇప్పటికే వ1 మిలియన్ మార్క్‌ను దాటడం చిత్ర బృందానికి పెద్ద ప్లస్‌గా మారింది. ఎమోషనల్ ఫీల్ గుడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇద్దరి నటన కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా శేష్ తన పాత్రలో చూపిన ఇంటెన్సిటీ, భావోద్వేగాలు సినిమాకు ప్రధాన బలం అయ్యాయి. సినిమా టేకింగ్, మేకింగ్ విలువలు, కథనం అన్నీ కలిసి ఈ చిత్రాన్ని మరింత బలంగా నిలబెట్టాయి. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు. మంచి కంటెంట్‌తో పాటు బలమైన ప్రెజెంటేషన్‌తో వచ్చిన 'డెకాయిట్' సినిమా బాక్సాఫీస్ వద్ద మరో హిట్‌గా నిలిచే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సినిమాకి పోటీగా శర్వానంద్ బైకర్ చిత్రం కూడా విడుదల కాగా, ఈ మూవీ కూడా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,